# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*


BHARAT

INDIA



BHARAT KA GANATANTRA

REPUBLIC OF INDIA

## భారతావని స్వర్ణోత్సవానికి

## తెలుగు కళా సమితి

## జోహార్లు...



सत्यमेव जयते

సత్యమేవ జయతే

Truth Alone Triumphs

ఆగస్టు 15, 1947–1997




**The British East India Company** controlled much of India by the early 1800's. Areas not held directly were allied states, except for the Maratha Confederacy.




**British India** was set up in 1858. Britain took over East India Company lands and indirect control of the remaining states. It gradually expanded India's boundaries.




WORLD BOOK maps

**Independent India** was founded on Aug. 15, 1947, the day after the northeast and northwest became Pakistan. Burma and Ceylon won independence in 1948.

Bulk Rate
US Postage

Address Correction Requested

AUGUST 1997

# ABSON
# IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)

**Tel: (908) 205-1515; Fax: (908) 205-1516**

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*




1096/997



## ముువ్వన్నెల జండా

ముచ్చటగా ఎగురుతోంది–ముువ్వన్నెలజెండా
దేశభక్తి కలుగుతోంది–అందరి మది నిండా

ఏ పతాక రెపరెపకై ఎందరాహుతైనారో
ఏ పతాక దాల్చుటకై ఎందరు దివి కేగినారో
ఆ పతాక మదిగోరా–ఆకశాన ఎగురుతోంది
ముజ్జగాల అందరికీ–ముందుదారి చూపుతోంది ||ము||

శాంతి సుఖం ఏమిటో–స్వాతంత్ర్యం ఏమిటో
ఐకమత్య మేమిటో–సమసమాజమేమిటో
త్యాగమంటె ఏమిటో–అందరికి తెలుపుతోంది
దేశప్రజల నందరినీ–ఒక్కటిగా కలుపుతోంది ||ము||

మతాలన్ని ఒకటేయని–కులాలన్ని ఒకటేయని
అందరికి తెలుపుతోంది–ఆకసాన ఎగురుతోంది ||ము||

–సలాది కనకారావు
విశాఖపట్నం, A.P.

From The President...

Dear Members/Guests:

During the last two months, we organized two programs with Telugu artists who came from India to participate in TANA program held in San Diego. One is Alekhya's Kuchipudi Dance recital and the other is L. R. Eswari and her group's music program in which they sang movie songs. One program attracted a large audience and the other did not. Can you guess which group attracted the larger crowd?

Our youngsters are getting involved in a big way to organize Fall Festival/Deepavali Program. This program will be held on October 25, 1997 at Franklin High School in Somerset, N.J. I request you give your support to them when they call you for help; and also mark your calendar to attend the program. Our youngsters need your encouragement and I trust that you do not disappoint them.

Rama K. Jonnada





Tel:(212) 888-3900

Fax: (212) 888-4783

**SVR SECURITIES, INC.**
**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC

**Vaikunta Murty Gulivindala**
***President***

**(800) 469-5592**

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

*Investment Choices*

***STOCKS & BONDS**
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

***Accounts Insured up to $50 million***

*Clearing Agent*
***Pershing/DLJ Secutities***

***Traders and Broker Inquiries welcome!***

1296/1197

# తెలుగు జ్యోతి

సంపుటి: 14 ఆగస్ట్ 1997 సంచిక: 8

**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**450 Westend Ave. #48, No. Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1996 & 1997**

President
Dr. Rama K. Jonnada
77 Hillcrest Ave.
Morristown, NJ 07960
Ph. (201) 267-1764
FAX (201) 455-0874

Secretary
Mr. Raghav Ponnaluri
450 West End Ave. #48
No. Plainfield, NJ 07060
Ph. (908) 668-1362

Treasurer
Mr. Seshu Tatikola
Ph. (908) 238-1681
FAX (908) 613-8842

**Committees**

Social Programs
Dr. D. Srinivasa Rao
Ph. (914) 838-0840
E-mail: dsr@vnet.ibm.com

Telugu Jyothi Publishing
Mr. Diwakar Peri
Ph. (908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
Ph. (908) 463-0876
FAX (908) 463-1221
E-mail: Kidambi1
@aol.com

**Associate Editor**
Dr. Murty P. Bhavaraju
1061 Vail Rd.
Parsippany, NJ 07054
Ph. (201) 334-4586
FAX (201) 334-9086
E-mail: murtypbhavaraju
@worldnet.att.net


ముఖ చిత్రం:
'The World Book
Encyclopedia' ఆధారంగా

## మామాట

అర్థశతాబ్ధం అయింది భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి. ఈ సందర్భాన్ని అమెరికాలో ఎంతోమంది భారతీయులు విందులు-వినోదాలతో గడుపుతూ ఆనందిస్తున్నారు. మరికొందరు దేశం యొక్క పురోగతి గురించి విమర్శలు-ఉపన్యాసాలు వింటూ జరుపుకుంటున్నారు. ఈ తెలుగు జ్యోతి సంచికలో ఈ సందర్భంలో ప్రత్యేకంగా వ్రాసిన రచనలు కొన్ని ఉన్నాయి... మువ్వన్నెల జండా, స్వర్ణోత్సవ భారతికి పంచరత్నాలు, భారత స్వాతంత్రోద్యయ ప్రతిభ, భారత జాతీయ గీతం, ముందడుగు... మొదలైనవి.

ఈ రచనలను చదివి, ఇతర సంఘాల కార్యక్రమాలలో పాల్గొని, స్వాతంత్ర్యం అంటే అర్థం చేసుకుంటూ, అంతకంటే స్వాతంత్ర్యం లేని దేశాలలో ప్రజల కష్టాలని ఊహించుకుంటూ ఈ నెల గడుపుతారని ఆశిస్తున్నాను.

రఘునాథ్‌గారి ఐదు వారాల శలవు, నా మూడు వారాల శలవు ఒకే మారు జరగడం వలన తెలుగు జ్యోతి ఆలస్యం అయింది.

అక్టోబర్ 25న దీపావళి పండుగ జరపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. వివరాలు ఈ సంచికలోనే మరొకచోట.

తెలుగు జ్యోతి లోని కథలు, గేయాలు, పద్యాలు, వ్యాసాలు (ఇక్కడివి, ఇండియా నుంచి వచ్చినవి) ఎల్లా ఉన్నాయో, ఏ రచనలను ఎక్కువ చేయాలో, ఏవి తక్కువ చేయాలో మీ అభిప్రాయం మాకు చెప్తారుగా!

–మూర్తి భావరాజు



## విషయసూచిక


From the President 3
మువ్వన్నెల జండా..... కనకారావు సలాది .......................... 3
మామాట.......... 4
మెఱుపులు ..... వేమూరి వేంకట రామనాథం ........................ 5
స్వర్ణోత్సవ భారతికి ..... కాసర్ల రంగారావు . ............................ 6
భూతల స్వర్గం ..... సుప్రభ ................................................. 7
20 Questions of the Month .... Bharathi Kalasapudi .... 9
ఇరవయ్యవ శతాబ్దపు కవులు ..... కల్లూరి శ్యామల..... 10
Contemporary Telugu poetry ..... PVG ........... 13
కొడుకో ... కొమరన్నా .... గొరుసు జగదీశ్వర రెడ్డి .......... 19
భారత స్వాతంత్రోద్యయ ప్రతిభ ..... పాలన ....................... 23
సర్‌ప్రైజ్ ..... పూడిపెద్ది శేషుశర్మ ................................ 30
డోనర్ ఫెటీగ్ ..... గవరసాన సత్యనారాయణ ................... 33
గోకులాష్టమి ..... దూపాటి .............................................. 34
జాతీయ గీతాలు ............................................................ 35
Matrimonials ..... 37
ముందడుగు .... కనకారావు సలాది ............................ 37


**********************************************

**Editorial Committee**

We are in the process of reorganizing this committee.

**********************************************


**Advertisement Donations**

Inside full page: $300; Half Page: $175; Quarter Page: $100; Business Card: $50 per year. Please call the editor for cover page ads. Our year is usually from January to December, but we can prorate the rates for part year.


**********************************************


The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.


**********************************************


We acknowledge with thanks Mr. Thotakura Raghu, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.


**********************************************

# మెఱుపులు : కలిమిలో లేమి

– వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

ఈ మధ్య ( మే 1997) సారస్వత సమూహానికి జనని వినిపించిన గేయం (ఆంగ్లంలో కూర్చిన శీర్షిక poverty in the midst of plenty) నెమరువేసుకున్న కొలది కల్గిన భావాలు నివేదిస్తున్నాను. కలిగి కూడ లేనితనానికి నోచుకున్న వైపరీత్యాలు ఎన్నో ఉన్నాయి. ఇవి వ్యక్తిపరంగాను, సాముదాయకంగాను, ధన సందర్భంగాను, ధనేతర స్థితిపరంగాను, ఆధ్యాత్మికంగాను, వివరించవచ్చును.

వ్యక్తిగతంగా చూడండి. కలిమికి నిలయమైన మహాలక్ష్మిని వివాహం చేసికోదలచిన శ్రీనివాసుడికి లేమి ఒక ఇబ్బంది అయింది. ఇది పురాణ చమత్కారంగా మనం పరిగణించినా, ధనవంతుని పుత్రునికి తన సరదాలకు సరిపోయే యెత్తున సొమ్ము తండ్రి దగ్గఱనుండి చిక్కకపోవటం మనం సాధారణంగా గమనిస్తున్న పరిస్థితియే. ఆ ధనస్వామి పీనాసి అయితే, కొడుకు సల్లాపాలకే కాదు భార్య ఆనందానికి, గృహ సౌభాగ్యానికి కూడ లేమి ఒదవుతుంది. ఇది కలిమిలో లేమియే గదా.

ఇంతకు మించిన ఆంతర్యం ఈ శబ్దాలలో సాముదాయకంగా ఉంది. దేశంలో ఆర్థికాభివృద్ధి ప్రశంసనీయంగా ఒనగూరుతున్నదనుకొనండి; ఆ దేశంలో కలిమి ఇనుమడిస్తున్నదన్నమాట. అయితే సంఘం ఆర్థిక పరిస్థితిని గమనిస్తే లేమి ప్రజలను వెంటాడుతూనే ఉన్నట్లు తోస్తుంది, అనేక దేశాలలో. ఇండియా కూడ చక్కని ఉదాహరణయే. అభివృద్ధి రేటు ఏడెనిమిది శాతం ఉన్నదని మనం సంతోషం చెందగలం; టి.వీ.లు, కార్లు, సెల్యులర్ ఫోన్లు, డిస్కోక్లబ్‌లు విరివిగా చెలరేగుతూనే ఉన్నాయి. పెట్టుబడులు పెరుగుతున్నాయి. విదేశీయులు మూలధనంతో మూగుతున్నారు. ఇవన్నీ నిజమే, మంచిదే; కాని సంఘంలో లేమి ఎంత వఱకు తగ్గినది అన్న ప్రశ్న మనం మఱచిపోరాదు. బీదతనం గీతకు క్రిందగా ఉన్న జనాభా శాతం ముప్పదికి తగ్గనట్లున్నది. అంటే, సంఘానికి అమరుతున్న కలిమి పంపకం నిర్దుష్టంగా లేదన్నమాట. పంపకంలోని అసమానతలు ఉన్నన్నాళ్ళు, లేదా ఎక్కువ అవుతున్నంత కాలం కలిమిలో లేమి దాగి ఉన్నదనక తప్పదు. ఇలాంటి అసమానతలు చాల దేశాలలో ఉన్నాయి, ఒక్క ఇండియాలోనే కాదు. బ్రెజిల్‌లో సౌపాలో నగరంలో రోజుకు వెయ్యి క్రొత్త కార్లు వస్తున్నాయి అని ప్రతీతి; కాని దేశంలో ప్రధాన నగరాలు విడిచి మిగత (అతి విస్తీర్ణమైన) ప్రాంతాలలో లేమి తండవిస్తూ ఉంటుంది. ఈ విధమైన కలిమిలో లేమి క్రమేణ రాజకీయ సమస్యగా మారుతుంది, అనూహ్యమైన పరిణామాలకు దారితీస్తుంది.

ధనం కలిగి ఉండి, ముఖ్యమయిన యితర అదృష్టాలు లేక పోవటం కూడ కలిమిలో లేమికి ఒక స్వరూపంగా ఊహించవచ్చును. ముఖ్యంగా ఆరోగ్యం. ధనవంతులయినా తీరని అనారోగ్యదష్టులయితే, అది కలిమిలో లేమి కాక ఏమని అనాలి? అలాగే కొల్లలయిన ధన సంపద ఉన్నా సంతానం లేకపోవటం కూడ కలిమిలో లేమికి ఒక తార్కాణమే. దశరథుడు, ఉల్కాముఖ మహారాజు, ఎందరో పురాణ పురుషులు తమ కలిమిలో లేమిని వారించుకొనటానికి భగవత్ప్రార్థనలు చేశారు, యజ్ఞాలు, పూజలు సలిపారు, అని మనం చిన్నప్పటినుండి ఎఱిగి ఉన్నాం గదా.

కలిమిలో లేమి అన్న పదానికి సాంఘికదృష్టిలో మఱొక అన్వయం ఉంది. ధనం పుష్కలంగా ఉన్నా, ఈవికి నోచుకొనక పోతే ఆ ధనస్వామి సాంఘిక పరిగణనలో ఉండి కూడ లేనివానితో సమానం. నలుగురిలో అతనికి సన్మానం ఉండదు, సత్కీర్తి ఉండదు; చరిత్రలో వారి పేర్లు వెదికినా కనబడవు.

అలాగే ఎంత ఉన్నా, తగిన వినయం లేనివాడు కూడ కలిమిలో లేమికి ఉదాహరణయే.

ఇక ధనేతర స్థాయిలో ఈ పదానికి గల సార్థక్యం ఆలోచించుదాం. ఎంతో పాండిత్యం గలవాడు పరిపక్వత లేనివాడు కావచ్చు. ఇలాంటి పరిస్థితులు మనం పుష్కలంగా గమనిస్తూనే ఉంటాము. అమితమైన గర్వంతో, వివేకం కొఱవడి, తన పాండిత్యం ప్రదర్శించే వ్యక్తి కూడ కలిమిలో లేమికి ఉదాహరణమవుతాడు.

మహోపాధ్యాయుడుగా పేరొందిన వానికి దగిన విద్యార్థి గాని, విద్యార్థి బృందం గాని లోపిస్తే, ఆయన పాండిత్యానికి సంపూర్ణ సార్థక్యం చిక్కదు. ధనంకన్న ఎక్కువగా పాండిత్యం ఇతరులకు పంచిపెట్టబడాలి; ఆ వరుసలో గురువును మించిన శిష్యులు ప్రజ్వరిల్లాలి. అలాంటి అదృష్టం లేని విద్యావేత్త కూడ కలిమిలో లేమి అనుభవించే దుస్థితిలో ఉన్నట్లే.

ఈ భావం ఆధ్యాత్మిక విషయకంగా కూడ వివరించవచ్చు. చాలమంది పురాణవేత్తలు, మత ప్రవక్తలు మతంగుఱించి, భగవంతుని గుఱించి, ఆత్మను గుఱించి, అమోఘంగా విజ్ఞానం సంపాదించి ఉంటారు. కొందఱు బ్రహ్మాండంగా ఉపన్యాసాలిస్తూ, పేరొందిన శిష్యబృందాన్ని అమర్చుకుంటారు. అయితే ఆ విజ్ఞానానికి దీటైన ఉత్తమజ్ఞానం లోపిస్తే, వారు కూడ కలిమిలో లేమికి ఉదాహరణలవుతారు. అనగా, వారిలో నిజమైన సాత్విక బుద్ధి, ఆచరణలో సాత్వికత ఉండాలి. కేవలం భగవద్గీతలో చెప్పబడింది అని, "భగవాన్ ఉవాచ" అని, ప్రజలకు ఉపన్యాసాలీయటమే కాదు, వారి దైనిక ప్రవర్తనలో ఆ గుణాలు ప్రస్ఫుటంగా ప్రతిబింబించాలి. నిష్కామకర్మను గుఱించి, ఆశలను అడచుకొనటం గుఱించి బోధన చేయటమే కాకుండా, తమ అనుభవంలో, దాని వలన ప్రజలకు పొడసూపే స్వీయ–ఉదాహరణ వల్ల ఆ ఉన్నతజ్ఞానం కలవారుగా ప్రజ్వరిల్లాలి. అలా జరగనన్నాళ్ళు వారు విజ్ఞానంలో కలిమి ఉన్నా, జ్ఞానంలో లేమికి లోనైనట్లు మనం పరిగణించాలి. సాధారణ ప్రజకు ఈ రహస్యం బయటపడేసరికి కొంతకాలం పట్టవచ్చు. ఆ అవకాశం ఆటంకపఱచే సంస్థావిషయకమైన కట్టుదిట్టాలు కూడ క్రమంగా స్థావరమవటంచేత, వారి కలిమియే గాని వారిలేమి సులభంగా ప్రజాసామాన్యానికి అవగతం కాదు, ఏ పోలీసుకేసో పైకి ప్రబలితే తప్ప. కాని తమ మనస్సుకు – అంటే ఆ ప్రవక్తల మనస్సుకు– ఈ విషయం అగోచరం కాదు; అయినప్పటికీ అది త్రొక్కిపెట్టుకొని తమ లౌకిక ప్రవర్తనను ఆర్భాటంతో సాగిస్తూనే ఉంటారు.

వ్యాసం ముగించేముందు ఈ శీర్షికలోని లేమి అన్న పదానికి ఒక ప్రత్యేకార్థం పరిశీలించుదాం. ఈ విశ్లేషణపైన అవలంబించిన ఫణితికన్న కొంత విశిష్టంగా ఉండవచ్చును. కలిమి కలిగినా లేమిని మఱువక, కలిమి కల్గజేయు గర్వం అణచిపట్టి, దైనిక ప్రవర్తనను సరిదిద్దుకొనటం కూడ కలిమిలో లేమి అన్న భావానికి ఒక విశిష్టమైన వ్యాఖ్యానం. వేమన చెప్పినట్లు

"ఏమి గొంచువచ్చె నేమితా గొనిపోవు
బుట్టువేళ నరుడు గిట్టువేళ
ధనము లెచటకేగు తానెచ్చటికినేగు
విశ్వదాభిరామ వినుర వేమ."

పుట్టుకతో తనతోరాని కలిమిని తన విశ్వయానంలో ఒక ఘట్టంగా చుల్కనతో అర్థం చేసికొని, తన మనస్థితిని కలిమి ప్రేరణచేసే ఒడుదుడుకులనుండి కాపాడుకుంటూ, లేమిని తగు ప్రమాణంలో అనుభవించే మానవుడే ధన్యుడు. ఇది భౌతికంగా కాదు, ఆంతరంగికంగా. కలిమిలేములను రెంటిని సమానంగా పరిగణించి కలిమిచేత అంధకారం క్రమ్మకుండా, లేమిచేత విషాదంలో క్రుంగకుండా ఉండటమే సత్యమనస్కుని లక్షణం.

జనని తన గేయంలో ఉదాహరించిన పరమశివుడి ఉదంతంతో ఈ విశ్లేషణ అంతం చేస్తాను. సకలైశ్వర్యాలను ఈయగల వాడు పరమేశ్వరుడు. అయితే తాను శ్మశానాలలో బూడిద రాచుకుంటూ తిరుగుతూ ఉంటాడు. ఇది పౌరాణిక కల్పన మాత్రమే కాదు. కలిమి కల్గినా లేమికి దానికి భేదంలేదన్న మనస్థితి కల్గియుండటమే దివ్యత్వము, అన్న భావానికి ఇది ఒక అలంకారప్రాయమైన కల్పన.

భర్తృహరిదొక శ్లోకం చూడండి:

"సంపత్సు మవంతాం చిత్తం భవేదుత్పల కోమలమ్
ఆపత్సుచ మహాశైల శిఖా సజ్జాత కర్కశమ్."

కలిమి కలిగనప్పుడు మహాత్ముల మనస్సు కలువవలె కోమలంగా ఉంటుంది; అదిలేక ఆపదలు గలిగినప్పుడు వారి మనస్సు రాతివలె కర్కశముగా ఉంటుంది. లేమి మనస్సును హృదయాన్ని  పరీక్షించే ఒక పరిస్థితి. అందులో కూడ ఆధ్యాత్మికంగా కలిమిని దర్శించగల వాడే ధన్యుడు – ఒక్క ఆధ్యాత్మిక దృష్టిలోనే కాదు, లౌకిక స్థాయిలో కూడ. అయితే యిది అంత సులభలభ్యమైన అనుభవం కాదు. అంటే లేమిలో కూడ కలిమిని చూడగలిగే వివేకం, పరిపక్వత ఎంత ఆవశ్యకమో, అవి సంపాదించటం అంత కష్టసాధ్యం.

మరొక చర్చనీయాంశం ఉంది. కలిమిలోకన్న లేమిలో మానవుని మనస్సుకు ఎదుటివారిని అర్థం చేసికొని వారికి సానుభూతి చూపగల శక్తి అధికతరంగా ఉంటుందేమో. ఒక సులభకారణం వారిస్థితిని (దుస్థితిని) అర్థం చేసికొనే స్వీయ జీవితానుభవం ఉంటుంది కనుక. అంతేకాదు, భగవచ్చింతనకు కూడ లేమి కలిమి కన్న ఎక్కువ దృఢమైన నేపథ్యమేమో. ఈ రెండు సూచనలు ఇతమిద్ధమని తర్కించటం గాని, నిశ్చితమైన నిర్ణయానికి రావటంకాని కష్టమే.

వ్యాసం అగమ్యంగా పోతున్నదేమో, ఆపుతాను............

# స్వర్ణోత్సవ భారతికి పంచరత్నాలు

నెహురుతొ ఇందిర రాజీవ్
తహతహలాడిరి  భరతము తేజము మించన్
నహరహ కార్మిక శక్తే
సహకారమనెడి  బిగువున సరసన అలరా రంగా.

శ్రీ శ్రీ  దేవుల పల్లిల
సుశ్రీకారములె పాళి శోభకు రస భా
షాశ్రీ యతన పలుకులా
గా శ్రీ పథమౌ కవితలుగ మారు తెలుగున్.

బుధ్ధుడు గాంధీ లిద్దరు
ముద్దుగ  సరి చేసిరి జనపోరాటములన్
వద్దుర  వాదము భేదము
సద్దుగ పురోగమనము మసలుటే యుచితం.

జాషువ అంబేద్కరులన్
ఘోషగ సమకట్టి కట్టి  ఘంటారవముల్
ఘోషణలు సల్పిన కతన్
భూషణ  కీరితి గురుత్వమందిరి  దళితుల్.

కుదురుగ  భాషాంజలి రా
సెదురుగ నంకితమొసంగ  సుభాసు గాంధీ
వదనములు  సంతసముగా
ముదమొనరించగ నిచ్చిరి యాశీస్సులే.

కుదురుగ భాషాంజలి రా
సెదురుగ నంకిత మొసంగ సుభాసు గాంధీ
వదనములు సంతసముగా
ముదమెనరించగ మిచ్చిరి యాశీస్సులే

– డా. కాసర్ల రంగారావు
పాల్వంచ, A.P.

TELUGU FINE ARTS SOCIETY
proudly celebrates
DEEPAVALI
ON SATURDAY, OCTOBER 25, 1997
AT FRANKLIN HIGH SCHOOL, SOMERSET, NJ
DINNER: $5.00 (RSVP required) 5:30 - 6:45 PM
CULTURAL PROGRAM: 7:00 - 9:30 PM
$4.00 (members); $6.00 (non-members); children under 5 free
Fancy dress show for children 10 and under:
Theme: Costumes of India
Reserve a spot for your child today!
To participate and/or RSVP for dinner, please call:
Padma Channamsetti: 973-267-1764
Rajita Bhavaraju: 973-325-2797
Usha Kidambi: 732-205-9648

# భూతలస్వర్గం

రూపులు వేరైనా
రంగులు ఏవైనా
అందరి మనుజుల
ధమనుల లోపల
పొంగెడి రక్తం
ఒకటే కాదా
దానిది వర్ణం
ఎఱుపే కాదా?

మతములు వేరైనా
నామములేవైనా
కొలిచెడి దైవం
ఒకడే కాదా?
తలచగ భక్తిని
పలుకును కాదా?
పిలువగ ఆర్తిని
బ్రోచును కాదా?

భాషలు వేరైనా
వేషం ఏదైనా
పీల్చే వాయువు
ఒకటే కాదా?
చల్లగ మననూ
తాకుతు తానూ
ఎల్లెడ నెపుడూ
వీచును కాదా?

మనుజులు ఎవరైనా
మనుగడ ఏదైనా
నడిచే నేల
ఒకటే కాదా?
ప్రేమను తాను
పంచుతు కరుణ
ఒడిలో చేర్చి
ఊపును కాదా?

నెలవులు ఎచటైనా
పలుకులు ఏమైనా
ఆ పై నింగి
ఒకటే కాదా?
నీలపు రంగుతొ
నిలుచుచు తాను
అందరి కొరకు
నవ్వును కాదా?

కోనలనైనా
కానలనైనా
చీకటినైనా
పగటిని యైనా
కురిసెడి మేఘం
భేదం చూపక
చినుకుల తానూ
యిచ్చును కాదా?
కాలము ఏదైనా
దేశము ఏదైనా
జాతులు ఏవైనా
మతములు వేరైనా
అందరి కొకడై
మింటిని సూర్యుడు
వెలుగుల తానూ
కురియును కాదా?

ధనికుల కైనా
బీదలకైనా
పెద్దలకైనా
పిన్నలకైనా
పురుషుల కైనా
పడతుల కైనా
లోపల ఎడదలు
ఉన్నవి కావా?
నిండుగ మమతలు
వానిలో లేవా?

వెలిగెడి నింగికి
నవ్వెడి నేలకు
వీచెడి గాలికి
రాలెడి చినుకుకు
మండెడి అగ్నికి
పొంగెడి కడలికి
లేని విభేదం
మనలో మనకు
ఏలనయా?
ఈ నరజాతికి
కూడదయా!
మింటిని అంటే
ఆవేశం
ఎందుకు కాని
ఉక్రోషం
కులముల పేరిట
కౌటిల్యం
మతముల పేరిట
విధ్వంసం
పడగల నెత్తెడి
కుస్తంత్రం
ఎడదల పొంగెడి
విద్వేషం
మరుగున బడిన
సౌజన్యం
తర్జని చూపుతు
దౌర్జన్యం
వంచన చేయుచు
వాణిజ్యం
ఏ దెస చూచిన
దుర్నీతి
ఆపగ లేనిది
అవినీతి
ఆరని పగలు
నిప్పుల సెగలు
రగులుచు నుండు
రేయింబవలు

చూపుట అరుదు
'మన' భావం
ఎవరిని చూచిన
'నా' భావం
పేరుకు ప్రజలది
ఈ రాజ్యం
పెత్తందారుల
వైభోగం
తలచగ మదిలో
రేగును కోపం
పొంగును ఎడదను
శోకావేశం

అసువులు బాసిరి
ధీరులు ఎందరొ
పోరును సలుపుతు
ప్రజకోసం
బాపిరి యిలనూ
పరతంత్రం
తెచ్చిరి మనకూ
స్వాతంత్ర్యం

వీడుచు మనమూ
పరభావం
చూపుచు ఎపుడూ
సమభావం
సలుపక ఎపుడూ
పరిహాసం
చేయగ లేమా
సహవాసం?
నడువగ లేమా
ఒక మార్గం?
పలుకగ లేమా
ఒక వాక్యం?
నిలుపగ లేమా
భువి శాంతి?
వెలుగగ లేమా
రవికాంతి !!

గీతను గ్రోలిన
ధరణి యిది
బుద్ధుడు నడిచిన
నేల యిది
జీసస్ నిచ్చిన
జనని యిది
గాంధీ పుట్టిన
పుడమి యిది
ప్రేమను జూపెడి
పృధివి యిది
భారము మోసెడి
భూమి యిది
వోరిమి నిండిన
అవని యిది
గిరగిర తానూ
తిరుగుచునె
గరిమను జూపుతు
నిలుచునది.
కోరదు ఏదీ
బలిదానం
కమ్మగ కురియును
వరదానం.

కలిపిన నేడూ
జనవాక్యం
పాడగలేమా
శుభగీతం?
అందుచు నేడూ
ప్రక్కన హస్తం
సాగిన మనమూ
సన్మార్గం
చేయగలేమా
భూమిని స్వర్గం??
చూడగబోమా
యిల వైకుంఠం??
కానగ లేమా
భూకైలాసం??

– సుప్రభ–
Morristown, NJ



H.E.L.P. FOUNDATION
11 Patterson Court, Holmdel. NJ 07733

## Supporting Orphans

# HELP US TO HELP HER



LAKSHMI-7 YEAR OLD

**PLEASE VOLUNTEER YOUR CHILDREN & YOUR FRIENDS' CHILDREN FOR THIRD ANNUAL WALK-A-THON**

*September 7, 1997*
*Sunday, 9AM - 1 PM*
*In Howell, NJ*

**ORPHANAGE MANAGED BY CHINMAYA MISSION**

---

**SPONSOR A CHILD - It costs 69 cents a day.**
**$21 a month. $250 per year.**

You can donate thru Tri-State Unitedway using Pay-Roll deduction plan.

**Unitedway Donor Choice Code: 025122**

*(Unitedway campaign starts in October 1997)*

You can also mail donations to the address on the top of the page.

---

"HELP made huge difference in many children's lives, but many more desperately need our help. --- I am anxiously waiting to participate in the next Walk-A-Thon"

**---- Arthi Sowrirajan, 8th Grade**

"We all want to do something 'good' with our lives. "What can I do?" many of us say. "I don't have time to help!" many of us think. " I am not rich enough to change a life!", some of us conclude. You have to be neither rich nor need lot of time. You just need some will power to do it. Come and experience the feeling of immense satisfaction by walking to help the orphan kids."

**---- Nishi Kanukollu, 10th Grade**

"I felt good about doing my share to help orphan children grow up in a caring environment."

**---- Arun Gurunathan, 4th Grade**

"We visited the orphanage at Chinmayaranyam. We are very much impressed by the activities and services provided at the orphanage. It is our belief that the funds raised by the HELP Foundation are well spent for the orphan children."

**---- Sathyvathi & Ramachandra Murthy Challa**

**For Walk-A-Thon sign-up packet & further information, please call:**

**Radha Kasinathuni: 201-366-2177 (after 7:00 PM)**
**Ram Mani: 908-563-4597**
**Madhavi Polepalle: 908-264-7422**

***ALL DONATIONS ARE TAX DEDUCTIBLE***

Telugu Jyoti's 20 Questions of the Month

Bharathi Kalasapudi
New Hyde Park, N.

## Oceans

1. What is the difference between oceans, seas, rivers, streams, lakes and ponds ?
2. What are the world's oceans and which one is the largest ?
3. How do currents in the oceans help life on earth survive ?
4. What is the study of oceans called ?
5. When did the first land creature come out of the water and what is it called ?
6. What is the term for the wearing away of land by bodies of water over a period of time ?
7. Can you name a new ocean that is bieng formed and the source of this "to be" ocean?
8. What are the three groups of sea creatures ?
9. What is a hermaphrodite?
10. Why are there fewer large animals than small ones in the oceans ?
11. What is the largest carnivore ?
12. What is the scientific term for living in fresh water and in the oceans ?
13. What is the term for creature that live in shells ?
14. Can you name the largest mountain range in the ocean and where it located in ?
15. What is the Gulf Stream ?
16. What is the difference between a wave and a tide ?
17. What is the highest tide in the New York harbor ?
18. What is a tidal range ?
19. How high was the highest wave ever recorded ?
20. What are tsunamis ?

(ANSWERS ON P.28)

---

**MEL'S AUTO REPAIR**
**(NORIN GAS STATION)**
*Affordable Prices, Quality Work & Guaranteed*
157 English Town Road, Old Bridge, NJ
**723-0095**
ASK FOR ANJAN OR JOHN

- Fuel Injection, diagnostics, head gaskets & motor work
- Tires - Pirelli, Cooper, General at wholesale prices
- Preventive maintenance on all vehicles foreign and domestic. 15K, 30K, 60K, at discount prices

**20% OFF**
Timing Belts Or Muffler/Exhaust Installation Or Shocks/Struts Installation
20% Off Discount Cannot Be Used In Conjunction With Other Services Shown
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

***OIL CHANGE FILTER & LUBE**
Up To 5 Qts. 10W30 Oil
Only $12.95*
*On Most Cars
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BRAKE SPECIAL**
**FOR LIMITED TIME**
Two Wheel Disc/Drum Brakes*
$45.00*
Install new pads or shoes, inspect calipers and master cylinder, check lines, hoses, resurface drums or rotors. Warrantied up to two years or 24,000 miles. *Semi metallic pads extra, hub type rotors and rear disc extra.
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BASIC TUNE-UP**
Only 4 Cyl. $29.95
6 & 8 Cyl Slightly Higher
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

0297/0197

WE ACCEPT VISA/MC,AMEX,DISCOVER.

QUALITY WORK,AFFORDABLE PRICES &WARRANTY

# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు (8)

# నండూరివారి 'ఎంకి'-న భూతో న భవిష్యతి

-డా. కల్లూరి శ్యామల, New Delhi

భావకవిత్వ యుగంలో తెలుగులో వెలిగిన కవులందరిలో శ్రీ నండూరి సుబ్బారావుగారి కొక విశిష్టమైన స్థానం వుంది. చాలామంది భావకవులు ఇంగ్లీషు రొమాంటిక్ కవుల ఛాయల్లో కవిత అల్లారు. లేదా వారినుంచి స్ఫూర్తి పొందారు. రొమాంటిక్ కవుల్లో కనిపించే ప్రకృతి ఆరాధన, సౌందర్యారాధన, స్వేచ్ఛా ప్రియత్వం, ఆత్మాశ్రయ కవిత్వం లాంటి లక్షణాలు మన భావకవుల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆ రోజులు తెలుగు సాహిత్యానికి స్వర్ణయుగం. అదే సమయంలో దేశంలో స్వాతంత్రోద్యమం, పోరాటం, బ్రహ్మ సమాజ బోధనలు, సాంఘిక సంస్కరణాభిలాష, వ్యవహారిక భాషావుద్యమం, గాంధీ ప్రభావం ఇలాంటి సమకాలీన చారిత్రక సంఘటనలు, చరిత్ర ఈ తరం కవులను తీర్చి దిద్దాయి. అప్పుడే 1930లో నోబెల్ బహుమానాన్ని సాహిత్యంలో స్వీకరించిన తొలి భారతీయ కవి రవీంద్రనాథ ఠాగూరు. ఈ కవులనొక వూపు వూపాడు తన కవిత్వంతో, వ్యక్తిత్వంతో! ఠాగూరు గీతాంజలి చలం అనువదించారు. ఆయన కవిత్వం తెలుగు కవులకొక తప్పించుకోలేని వుప్పెన. వీటన్నిటి చేత ప్రభావితుడై, ఆ యుగంలో జీవించి వీటినన్నిటిని అధిగమించి తనదైన వాణితో, ఒక కొత్త బాణీతో, సరిక్రొత్త నాయికతో నండూరి వారి గొంతు గుండెనుంచి పెకలించుకుని వచ్చింది తొలిపాట. యెంకిపాటల్లో దేశం స్పృహ, సామాజిక స్పృహ ఏమి లేవు. ఇక స్వచ్ఛమైన అచ్చమైన అనుభూతి. తెలుగు జీవనాడియైన పల్లె పట్టుల గుండెపట్ల లోనుంచి ఆవిర్భవించింది. అలాంటి నాయిక మరి లేదు వుండబోదు అని కవితో పాటు మన చేత కూడా అనిపించింది.

గుండె గొంతుకలోన కొట్లాడుతాదీ!
కూకుండ నీదురా కాసింత సేపూ!

అతని గొంతుక లోనుంచి బయల్పడటానికి పాటు పడిన తపన అతనిని నిలువ నివ్వలేదు. ఈ తపనలోనుంచి ఒక అద్భుతమైన సృష్టిగా ఎంకి అవతరించింది. ఈ కవిని అలరించిన అందాల భరిణె ఒక పల్లెపడుచు. అమాయకురాలు, పతిప్రాణైక జీవి, జాతి నైతిక జీవితాలలోనికి ఒక క్రొత్త నిర్వచనాన్నిచ్చిన సౌందర్యరసైక జీవి. సకలాంధ్ర దేశాన్ని ఆనంద రసాంబుధిలో ఈ నాటికి ముంచి తేలుస్తూ కవ్విస్తూ వుంటుంధి. తన మొదటి పాటను నండూరివారు అతి వ్యవహారిక మైన భాషలో జానపద శైలిలో రాస్తే, ఆనాటి సమకాలీన కవులు ఆశ్చర్య ఆనందాలతో పాటు సందేహాలు వెలిబుచ్చారు. ఒక పాటైతే ఏదో కాకతాళీయంగా రాయవచ్చును కాని ఇదే శైలిలో అన్ని పాటలూ రాయడం సాధ్యం కాదని అభిప్రాయ పడ్డారు. ఆ మొదటి పాట తర్వాత ఎంకి రంగ ప్రవేశం చేసింది. చాటునున్న ఎంకి సభకి విచ్చేసింది, ఒక లావణ్యాల ప్రోవులా, ఒక అమాయకపు పల్లె పడుచులా, ఒక ప్రబంధ గాయికలా, కవి కలల రాణిలా ఎంకి తెలుగు సాహిత్యంలో అడుగు పెట్టింది, ఒక అపూర్వ సృష్టిలా. కవి గుండెలను, తెలుగు సాహితీ ప్రియుల గుండెలను పూర్తిగా ఆక్రమించుకుంది. ఎంకి పాటలు తప్పితే మరొక కవిత్వాన్ని ఈ కవి సృష్టించ లేదు. ఎంకిలాంటి సృష్టి మరొకటి వచ్చినా, ఎంకి స్థానం తెలుగువారు మరొకరికివ్వరు.

ఏమిటీ విశిష్టత ఎంకిలో? పాటలో విశిష్టత ముందు చెప్పినట్టు భాషలో వుంది. ఈ పాటల్లో ఒక నుడి, ఒక వరవడి, ఒక సంగీతం వున్నాయి. తెలుగు పల్లె సీమల్లో ఒకప్పుడు ఎక్కడ పడితే అక్కడ దర్శనమిచ్చే కష్ట జీవి నాయుడు బావ. పొలాల్లో పైరు పచ్చల్లో, ఆవుల అంబారావల్లో జీవితానందాన్ని వెతుక్కున్న నాయకుడు. అతని ప్రేమ సామ్రాజ్యంలో వెన్నెల విహారం చేసిన అప్సర నాయిక ఎంకి. కవిగారి నాయుడు తన పల్లె సీమల పరిధిలో ఎంకిని చూస్తాడు. మనకి చూపిస్తాడు. అమాయకంగా, నిరాడంబరంగా జీవించే ఈ గువ్వల జంట తెలుగు సాహిత్య సీమల్లో వెలసిన ఏ ప్రేమ జంటకి తీసిపోదు. రకరకాలుగా నాయుడు బావ ఎంకిని చూస్తాడు. ఎంకి అతని కనుసన్నల్లో, అతని అడుగు జాడల్లో అతని మాటలో, పాటలో, భావంలో, భావనలో కలిసి పోతూనే తనదైన విశిష్ట వ్యక్తిత్వాన్ని చూపిస్తుంది. ఒక చోట, శృంగార జీవి. ఒక చోట జాణ, ఒక చోట దైవభక్తి పరాయణురాలు. ఒక చోట పశు పక్ష్యాదుల గమనంలో తన జీవిత వరవడిని దిద్దుకునే నిరాడంబర ప్రేమైక జీవి. ప్రతి తెలుగు గుండెల్లో అపూర్వ నాదాన్ని పలికించిన రసజీవి ఎంకి.

మెళ్ళో పూసల పేరు
తల్లో పూవుల సేరు
కళ్ళెత్తితే సాలు
కనకాభి సేకాలు!

యెంకివొంటి పిల్ల
లేదోయి లేదోయి
యెంకి నా వొంకిక
రాదోయి! రాదోయి!

పదము పాడితే పాపాలు పోతాయట, కతలు సెపితే కలకాల ముంటాదట.

అలాంటి యెంకి

రాసోరింటికైన
రంగు తెచ్చె పిల్ల
నాసామ్ము, నా గుండె
నమిలి మింగిన పిల్ల!

యెంకి సూపు అనే ఖండికలో పదిమందిలో నాయుడు ఎంకి పాట పాడుతూ వుంటే మందిలోకి రాలేని ఎంకి గోడ సాటునుండి గుటకలేస్తూ వుంటుందిట. నలుగురమ్మలు బావను మెచ్చుతూ వుంటే ఎంకి కళ్ళు తళతళలాడి పోయాయట! ఇరుగమ్మలతో అతను సరసాలాడితే ఆమె కళ్ళు సోద్దెం చూసి చూసితీరాల్సిందేనట!

ఎంకితో భద్రాద్రి, ఎంకి తిరుపతి అంటూ ఎంకితో తీర్థాలు దర్శిస్తాడు. గోదారి గంగలో కొంగు కంగూ కలిపి కడుపు తీరా బుడగలేసి సరిగంగ స్నానాలు చెయ్యాలని ఉవ్విళ్ళూరుతాడు. జంటగా స్వామి ముందు నిలబడి దండాలు పెట్టాలని కోరుకుంటాడు. అడవి దారుల వెంట నడుచుకుంటూ ఎంకితో సకల తీర్థాలు చూడాలి, బరువు మార్చుకుంటూ, కలలు కలబోసుకుంటూ, కీచులాడుకుంటూ తప్పు నీదేనని దెప్పుకుంటూ, సంకలో పిల్లాడు సంబ్రాలు పడుతుంటే ఎంకితో తీర్థాలు చూస్తాడు. ఎన్ని పూజలైనా పునస్కారాలైన ఈ అమాయకపు దైవ భక్తి ముందు దిగదుడుపే!

ఎంకితో జీవిత ప్రయాణం చేసే నాయుడు బావకి దూరాలు భారాలనిపించవు.

ముందు నువ్వుంటేనే
కిందా నిలబడగలను

నాలుగడుగులేసి
నవ్వుతో పిలు యెంకి!
పిలుపు నవ్వే నాకు
ములు గజ్జికాగలదు!

యెల్లెల్లి పైకెల్లి
యిద్దరము కలిసి
మూట లివతల పెట్టి
మునిగి పోదాము పైనే

యెంకి కొండ ఎక్కుతూ వుంటే వెనక వెనకే నాయుడు బావ, సునాయాసంగా, ఉత్సాహంగా! తోటలో ఎంకితో విహారం! ఎంకికి పూల బాసలు తెలుసు! తోటపూల మనసులు తెలుసు!

పూలంటు కాలంటి
పున్నెముందంటాది
వగల మారీ పడుచు
నగ దొడిగె నంటాది

పూలతో వియ్యాలు
పూలల్లో కయ్యాలు
మా నల్లో నన్నుంచి
తానె పూవౌనేమో!

ఎంకితో సరసాలు! 'గోవు మా లచ్చిమి' చూసి చూడక కన్ను మూసి తెరుస్తుందట. మనిషికైనా లేని మంచి పోకిళ్ళు మరి అందుకే గోవు మా లచ్చిమికి కోటి దణ్ణాలు!

తను ఆమె కోసం తపన పడినట్లు ఆమె తనకోసం పడదని అతని ఫిర్యాదు, 'కటిగ్గుండెల నా ఎంకి'లో. ఆమెని సదా రచ్చించమని కవి దణ్ణాలెట్టుకుంటూ వుంటే ఎంకి తనకేమి పట్టనట్టు వొన్నె చీరలు గట్టి పోసుగా తిరుగుతున్నదట. వొద్దన్నా మరపు రాకుండా ఆమె వూసే పొద్దస్తమానూ! ఆమె మాత్రం అమ్మలక్కలతోటి సెమ్మా సెక్కలు ఆడుతూ, ఎంత నవ్వు పుట్టిస్తాయో! అంత అమాయకంగా వూహించి రాయడం అందులో జీవించి రాయడమే కదా!

మరి ఎంకి ఏమంటుంది? కవి భావనలు ఎంకి నాయుడు బావకి అంకితమైన అచ్చమైన స్వచ్చమైన నాయకి! ఖచ్చితంగా చెపుతుంది!

నీతోనె వుంటాను
నాయుడు బావా!
నీ మాటె యింటాను
నాయుడు బావా!

ఆమెకేమి నగలు నాణ్యాలు అక్కరలేదు. 'మర్మ మెరుగని మనసు'చాలు! ఏ కోరికా లేదూ, నాయుడు బావ సల్లగా వుండాలి! అతని నీడలో తాను మేడ కట్టుకోవాలి! అతని చేరుకోవడానికి, అభిసారికలా వొకసారి, వాసవసజ్జికలా వొకసారి, ఖండిత నాయికలా కోపగించుకుంటూ ఒకసారి, పోషిత భర్తృకలా, వియోగ గీతికలా అష్టవిధ నాయికల శృంగార లక్షణాలన్నిటిని పుణికి పుచ్చుకుని మరీ అలరిస్తుంది.

జాము రేతిరి వేళ, జడుపు గిడుపు మాని
సెట్టు పుట్టే నాటి సేనులో నేనుంటే
సల్లంగ వస్తాది నా యెంకి!
మెల్లంగ వస్తేది నా యెంకి!

అతను లేకపోతే

దూరాన నా రాజు కేరాయిడౌనో
ఈ రోజు నా రాత ఏరాలపాలో

అని వాపోతుంది

ఆవులంబాయంటు
అడలి పోతుండాయి
గుండెల్లో వుండుండి
గుబులు బిగులౌతాది!

అక్షరాల తెలుగు పడుచు. ఎన్ని నమ్మకాలు శకునాలమీద!

తులిసెమ్మ వొరిగింది!
తొలి పూస పెరిగింది!
మనసులో నా బొమ్మ
మసక మసకేసింది!

వన్నిడిసి పెట్టెల్లినాడే
నా రాజు మొన్న తిరిగొస్తనన్నాడే!

అదే రాజు దగ్గరున్నాడా! ఒక్క క్షణం మరపు రానీదు.

కంటెదర నా కాడ కనిపాపలో నీడ
సూసుకుంటా నొసట సుక్కెట్టుకుంటాది!

అతను ఎంత పరవశుడౌతైడో!

ఏతాము కెదురుగా ఎంకుంటే సాలు!
వొంటరిగా సిటికేసి కుంటా కలిపేను!
మనిసే సాలు! మనిసి మాటే సాలు!
మనిసి కోసమే సాలు! మనిసే సాలు!

ఇల్లాగ ఎంకితో నాయుడు బావ పదాలు, పాటలు, కతలు, కబుర్లు, కలలు కలబోసుకుని జీవికా జీవుల్లా మెలిసిన జంటల పాటలు యెంకి పాటలు.

నండూరి వారు 1895లో నూజివీడు తాలూకా పల్లెర్లమూడి లో జన్మించారు. మద్రాసు క్రిష్టియన్ కాలేజిలో విద్యాభ్యాసం. తర్వాత నూజివీడు స్కూలులో ఉద్యోగం. మళ్ళీ 'లా' పట్టా పొంది ఏలూరులో ప్రాక్టీసు పెట్టారు. నూజివీడు జమిందారు అంటే భక్తి వీరికి! ఈ పాటలు ప్రచారం చెయ్యటంలో జమిందారు మద్దతు లభించిందని కృతజ్ఞతలు చెప్పుకున్నారు. ఎంకి పాటల ప్రథమ ముద్రణ 1925లో ద్వితీయ ముద్రణ 1952లో. వీరి మరణం 1957లో. తర్వాత ముద్రణలని పొందిందో లేదో అంచనా లేదు. అయితే క్రొత్త పాటలు అని కొన్ని పాటలను జోడించి ద్వితీయ ముద్రణలో ప్రచురించారు. ఎంకి తెలుగు గుండెల్లో నిలచినన్నాళ్ళు వీరి స్థానం సాహిత్యంలో భద్రంగా వుంటుంది. దేశవిదేశాల్లో వున్న తెలుగు వారందరి మీద
వీటిని నిలబెట్టే గురుతర భాధ్యత వుంది.

* *

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES
## (T.I.P.S)
## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# Contemporary Telugu Poetry in India

## Translation by P.V.G.

The four poems introduced below represent the work of some of the best of our contemporary Telugu poets. Mahe Jabeen is a powerful writer. Her poems are distingushed for their reflection on the deep thoughts that occupy a woman's mind in general. She is also an active social worker - secrerary of Phoenix, an organization for women and children. For over two decades, Siva Reddy has been inspiring the younger generation in Andhra. He writes with strong conviction. The following piece is from his collection of poems titiled 'Ajeyam". His collection of poems, "Mohana! O Mohana!" received wide publicity and captured many hearts. Satish Chandar sky-rocketed to fame with his publication of Pancahama Vedam in 1995. Within three months a second printing has to be brought out. He is a leading Dalit poet. Dr. C. Narayana Reddy, popularly known as 'Sinare', needs no introduction. He is a prolific writer. The selection below is from his latest work ,' Bhugolamantha Manishi Bomma'. Feminists may claim that only women can express the thoughts and feelings of women. But Sinare demonstarates in the following selection that a poet can transcend the limitaions of his own personality and represent all humanity.

### చీకట్లో నుంచి వెలుతురు లోకి ...

మహె జబీన్

మనుగడ కోసం పోరాటం'
డార్విన్ పదేపదే గుర్తుకొస్తున్నాడు
'హారా హుషార్'! మేల్‌చావనిజం
పహరా కాస్తుంది
'సబ్ ఠీక్ హై'! పితృస్వామ్యం
గొంతు చింపుకొని అరుస్తుంది
అంతా సజావుగానే ఉంది
నివురు కప్పిన నిప్పులాగుంది

లోపల ఒక ఆలోచన –
అగ్నిపర్వతాన్ని రగిల్చింది
తెలవారితే గాని తెలీలేదు
లావా ప్రవహించిన చోటల్లా
పచ్చని జీవితం పరుచుకుంది
ఆకుపచ్చదనానికి
అలవాటు పడని కళ్ళకు,
కొంత వ్యవధి కావల్సి వచ్చింది
విభ్రాంతిగా ఉంది
అంతా కలగా ఉంది
పచ్చి అబద్ధంగా ఉంది
నమ్మాలో, లదో తెలియని
సందిగ్ధ స్థితి
జీవితం ఇలా నడిచొస్తుందని
ఎప్పుడూ అనుకోలేదు
అసలు.
సొంతగా బ్రతకాలన్న ఆలోచనే రాలేదు
'మర్రిచెట్టు నీడలో మొక్క....' గా
సరిపెట్టుకున్నానే తప్ప –
నా బ్రతుకేదో నేను బ్రతికుంటే
ఈ పాటికి వృక్షమయ్యేదాన్ని కదా!

పోనీలే, అంతా మంచిక జరిగింది
ఇంద్ర ధనస్సు కోసం ఎక్కడో
వెతుక్కోవలసిన అవసరం లేదు
మన్నా ది హెవెన్లీ ఫుడ్
ఆకాశం నుండి దిగి వచ్చింది.

### From Darkness to Light...

Mahe Jabeen

'Fighting for survival'
Darwin comes to mind again and again
"Who is there?" -
Male chauvanism on guard duty
"Everything is OK"
Patriarchy is screaming loud
At the top of its voice
Everything is normal
Ashes hiding burning coals

Deep inside a thought
Started a volcanic rumbling
Can't tell until dawn
Green life began to flourish
Wherever lava spread

For eyes not used to greenary
It took some time
It is like an illusion
It is  like a dream
Totally untrue
Whether to believe or not
A state of doubt.
Never imagined that life
Walks towards me like this.
It never  occurred to me really
That I like to live independently
Only wanted to be a simple plant
Under the shade of a bunyan tree.
If only I lived my way
By now I would be a tree.

It is Ok, everything happened for good
Life is fantastic
No need to search for the rainbow
Somewhere else
Manna the heavenly food
Descended here from Heaven.

---

## మానవపద్యం

శివారెడ్డి

మనిషంత ఎత్తు మనిషంత లావు ఉన్న పద్యాన్ని భావించటానికి ప్రయత్నిస్తున్నా
మనిషంత లోతు మనిషంత విశాలమైన పద్యాన్ని సృజించటాన్కి ప్రయత్నిస్తున్నా
అది పురిటి వాసన కొడుతుందో యౌవనం పరిమళిస్తుందో వృద్ధాప్య పరిరక్వఫల దగద్ధగలీనుతుందో చెప్పలేను
మనిషంత పద్యం నిర్మించాలని తపన
కొన్ని జంతువులు వెనక్కాళ్లతో మట్టినెగజిమ్మి గుంట తవ్వి
అందులో గుడ్లు పెట్టి, రేపు పిగిలి పిల్లవ్వటానికి కప్పెడతాయి, నేనూ అంతే –
అచ్చం పద్యం మనిషిలా ఉంటే మనిషిలా ఎదుగుతుంటే
తనస్వర్గం తను నిర్మించుకునే కాంక్షాతప్త ఆశాజ్వలిత మనిషిలా ఉంటే
జీవన చక్రానికి తను ఇరుసులా వుండే మనిషిలా ఉంటే
అద్భుత మృణ్మయపాత్రల సృష్టికర్త కుమ్మరిలా ఉంటే –
అచ్చమయిన మనిషిలా వుండే, నిజమైన మనిషిలా ఉండే పద్యాన్ని
నా వేళ్ల చివర్లతో అతి మృదువుగా బహులలితంగా స్పృశిస్తున్నా
ఒక్కసారి నదీహృదయాల మీద చేయివేసి కోటానుకోట్ల తంత్రుల్ని మీటినట్టు
ఉత్తుంగ గిరిశిఖరాల్ని చిన్న పిల్లలు బొమ్మల తలలు నిమిరినట్టు నిమురుతా
పరిపూర్ణ మానవుడు పరిణామం చెందేక్రమంలో
కావలసినవన్నీ నా పద్యంలో దండిగా ఉంటాయి
మానవపద్య నిర్మాణంలో ఉన్నవాడికి నిదరలేదు విశ్రాంతిలేదు సుఖంలేదు
ఒక అవిరళ ఆరాట భరిత హృదయంతప్ప, ఒక అవిచ్ఛిన్న యుద్ధజ్వర పీడనంతప్ప

## Poem of Humanity

Siva Reddy

Trying to compose a poem as tall as Man
as fat as Man
Trying to create a poem as deep as Man
as wide as Man
Whehter it perishes at delivery,
blossoms like youthfulness
And glows as the fruit of old age
I cannot tell how the poem develops.
A burning desire to build a poem of the size of Man.
Some animals with their hind legs
Dig a trench in the ground, lay their eggs
Cover them up so that
they break into little creatures.
I  do the same thing.
If the poem looks like Man and grows like Man
Who is consumed with desire and hope
To build his own haven
A man  who can turn the tips of straws
into arrows and rebel
Who carries the weight of all the earth
on his shoulders
Who acts like an axis for the wheel of life
Who can mould the world to to suit his needs
A potter turning  fascinating earthen wares
A poem looking exactly as a Man, as a real Man
With my finger tips I am touching
very delicately and softly
Placing my hand on the hearts of the rivers just once
And strum a million strings
Touching the tops of the tallest mountains
As  children gently caressing the heads of their dolls
In the order in which a perfect man evolves
Everything necessary, plenty, will be in my poem.
No sleep, no rest, no happiness
For those who are busy creating
the poem of humanity
Only the heart full of uninterrupted anxiety
The unbroken suffering from a fever of war
Nothing else.

---

## కలవని కనుపాపలు

సతీష్‌చందర్

రెప్పవాల్చని కన్నుల్లా రెండు
ఒకటి: మాకు
రెండు: మా వాళ్ళకు
మధ్యలో ముక్కు మీద వేలేసుకున్న రోడ్డు
ఎవడో జల్సారాయుడు
వాడక్కూడా

అంటరాని రోగం తగిలించాడు
పుట్టుమచ్చల్లేని కవలల్ని
పచ్చబొట్లతో వేరు చేశాడు
మాదీ మావాళ్ళదీ-
ఒకరినొకరు చూసుకోలేని
కనుపాపల సహజీవనం

కన్నీళ్లలా తోడేకొద్దీ ఉబికే బావి నీళ్ళు
రెంటికీ ఒకటే జల
అదే హృదయం కాబోలు

మధ్యలో ఎగనామం పెట్టుకున్న రోడ్డు
ఎవడో నిష్ఠాగరిష్ఠుడు
మడికట్టించాడు
అయినవాళ్ళకి ఆకుల్లో
పిండాలు పెట్టించాడు
మాదీ మావాళ్లద్దీ –
ఉరిపడ్డ ఖైదీలు పెట్టుకున్న
ఉచ్ఛనీచాల వివాదం
పగిలిన కొబ్బరిచెక్కల్లా రెండుబావులు
అంతరంగమంతా ఒకటే తెలుపు
మధ్యలో తలంటుకున్న రోడ్డు

ఎవడో భక్తాగ్రేసరుడు
వాడక్కూడా
తిరునాళ్ళు రప్పించాడు
మేము శిరోజాలకు బదులు
ఒకరి శిరస్సులల్ని మరొకరు మొక్కుకున్నాం

మాదీ మావాళ్లద్దీ –
నపుంసకుణ్ణి కట్టుకున్న తోబుట్టువుల సవతిపోరు

తెగిన లంకెబిందెల్లా రెండు బావులు
ఎక్కడతడిమినా ఒకటే శూన్యం
మధ్యలో ముడివిప్పుకున్న రోడ్డు
ఎవడో సర్వసంగ పరిత్యాగి
వాడక్కూడా
సన్యాసాన్నిచ్చాడు
మేం నిండు యవ్వనంలో వానప్రస్తాన్ని స్వీకరించాం
మాదీ మావాళ్ళదీ –
కందిన మద్దెల బుగ్గల నిసర్గ సౌందర్యం

ఇద్దరి పంచములకోసం రెండు బావులు
ఎందులో దూకినా ఒకటేచావు
మధ్యలో బుసలు కొడుతున్న రోడ్డు

ఎవడో మనువుతాత ముని మనవడు
వాడక్కూడా
వర్ణాశ్రమాన్ని బోధించాడు
తలకాయల్ని కోల్పోయిన మేం
తనువుల్తో స్వీకరించి
తలో బావిలో దూకాం

మాదీ మావాళ్ళదీ –
గెలలు నరికిన
అరటి మొక్కల సహజ మరణం

ఎంతవెతికానా కనపడని రెండుబావులు
ఎటుచేసినా ఒక్కటే సరోవరం
మధ్యలో తోకముడిచిన రోడ్డు
ఎవరో ఇదర్దు అమర ప్రేమికులు
వాడకోసం
పడవను బహూకరించారు
నేనూ నా సహచరుడూ
నలుదిక్కులా ప్రయాణించి
ఒకే ఒక్క తామరపువ్వును కోసుకొచ్చాం

మేమిక –
ఎన్ని కిరణాలతో గుణించుకున్నా
మాచుట్టూ ఒకే ఒక్క సూర్యోదయం
(పశ్చిమ గోదావరిజిల్లా కొమ్ముచిక్కాల గ్రామంలోని రెండు శాఖల దళితుల కోసం రెండు బావులు పక్క పక్కనే ఏర్పాటు చేశారు.)

# Pupils that cannot meet

Satish Chandar

Two wells - eyes whose eyelids cannot close
One for us
Other for our people

In between the road with a finger on its nose

Some playboy
Gave the neighbourhood
A horrible disease
Twins pure with not even a mole
Separted with tattos.

Ours and our peoples -
Life of two pupils
That cannot see each other

Waters flow as tears
More as we drain them
One common spring for both the wells

May be that is the heart

In between the road with a tall mark on the forehead

Some Orthodox person
Taught the neighbourhood
The state of sacred purity -*madi*
Made them offer balls of rice
To all their dead relatives

Ours and our people's -
Debates over who is higher and better
Among prisoners condemned to death

Two wells - two halves of a coconut
Inside all pure white

In between the road that took a head-bath.

Some faithful devotee
Brought into the neighbourhood
The festival celebrations
Instead of our hairs
We offered in reverance
Our heads to each other

Ours and Ourselves -
Step mother like nagging
Between siblings who married a eunoch

Two wells - broken pair of colored pots
In every direction one huge emptiness

In between the road that loosened its hairdo

Some ascetic who renounced everything
Tauhght the neighbourhood
Renunciation of life
We in our full youth embraced
The life of detachemnt.

Ours and Our peoples'
Natural beauty
Of the reddened sides of a drum

Two wells for two untouchable groups
Whichever one you jump in
Same kind of death.

In between the road fuming like a snake

Some great grand son of Manu
Taught the neighbourhood
The rules of living in castes
We, loosing our heads,
Embraced them with whole bodies
Jumped into separate wells

Ours and our peoples'
Natural end of banana plants
Their fruit bunches cut off

Two wells no search can find
One big lake everywhere

In between the road that folded back its tail

Some two eternal lovers
Gave a gift of a boat
To the neighbourhood

I and my friend
travelled all four corners
Brought only one lotus flower

However many light rays we gather
Only one Sun rises around us.

---

## అప్పటికి అతడు మంచివాడే

సి. నారాయణ రెడ్డి

అప్పటికి అతడు మంచివాడే,
పెళ్లికాకముందు నేను నడిచి వచ్చే రోడ్డును
ఎదురు చూపులతో కొలిచినవాడే.
అనుకోకుండా తారసపడితే ఉలికిపడి
చిరునవ్వు సాంబ్రాణితో నాకు ధూపం వేసినవాడే.
అతని మనసురంగు అప్పటికి తెలియదుగానీ
మంచివాడుగానే కనిపించేవాడు.
నేనంటే పడిచచ్చే అతణ్ణిచేసుకుని
అతని ముందు చచ్చి పడుండాలని అనుకోలేదు నేను.
జీవితంలోని సుఖాలతీపినీ దుఃఖాల చేదునీ
కలిసి పంచుకునే అసలైన భాగస్వామి
అతనిలో ఉన్నాడనుకున్నాను.
ఏకాంతంగా కలుసుకుని మాట్లాడుకున్నప్పుడు తెలిసింది
ఇద్దరి చూపులు సాగిపోయేదారి ఒకటేనని.
పెళ్లయిన కొత్తలో కౌగిళ్ల సీరియళ్లు ఆగేవి కావు
నెలలోని ఆ మూనాళ్ళుకూడా.
ప్రతి సాయంత్రం పడకగదిని
మల్లెమొగ్గలతో వెలిగించేవాడు.
ఖరీదైన తన ఆప్యాయతను
కంచి పట్టు చీరెల్లో మడిచి తెచ్చేవాడు.
అప్పటికి అతడు మంచివాడే.
ఆ మంచితనం కల్పించిన ఆవరణకు లోనై
అలిసిపోయిన నా ఒళ్ళు కాదంటున్నా
పడగెత్తిన అతని పచ్చికోరిక కాటును ఆహ్వానించేదాన్ని.
తల తిరిగిపోతున్నా ఆ కాసేపు బిగపట్టుకుని

అతని నిషాకంపు ఊర్పులను భరించేదాన్ని.
ఆ సాయంత్రాలు క్రమంగా పాతబడిపోయాయి.
ఆ మల్లెమొగ్గలు పడగెక్కడం మానేశాయి.
ఎంతైనా మగాడు కదా!
అతని అనర్గళ మృగప్రవృత్తికి ఆనలేదేమో నేను.
అర్ధరాత్రి తరువాతే ఆ బూట్ల అడుగులు
నిద్రపోతున్న గదిని అదిలించేవి.
పక్కదొర్లించి పడుకునేదాన్ని
పోనీపాపం ఏ బురదలోనో పొర్లొచ్చివుంటాడని.
కాలం ఎదురు దెబ్బతీసిసంది.
తలకెక్కిన నల్లడబ్బుమత్తు బట్టబయలై
నలుగురిలో ఎత్తిన తలను దించేసింది.
ఊడిపోయిన ఉన్నతోద్యోగం
దెబ్బతిన్న అతని అహం చుట్టూ పొగరాజేసింది.
మసక పట్టిన ఆ మనసు ముందు అంతా విపరీతమే.
ఆఫీసునుంచి నేను ఆలస్యంగా వస్తే
ఆ కొడిగట్టిన కళ్లల్లో అసహనం నుసి రాలేది.
బురదలో పొర్లే అలవాటున్న ఆ మగదున్న
నా శీలం మీద బురద చిమ్మేది.
చేతకాని బూతులు నాపైన చేయిచేసుకునేవి.
పొరలెత్తిన పురుషాహంకారాన్ని చీల్చేస్తే
ఆపాటి సత్తా నాకు లేకపోలేదు.
పశువును వంచడానికి పశువైపోవాలా?
ఒక్క చురుకు చూపు కొరడా చాలదూ?
'ఒరేయ్' అనే ఒక్క ఉరుము చాలదూ?
మతిలేని పసరం మీద ఏ ప్రయోగాలూ
ఎందుకులే అనుకున్నాను.
ఆ యింటిని శాశ్వతంగా వదిలేస్తూ
కత్తి అంచులాంటి కొత్తనిర్ణయం తీసుకున్నాను.
అద్దంలా స్వచ్ఛంగా వున్న సహచరుడితోనే
ఆత్మీయంగా కలిసి నడవాలని;
కాకుంటే నిప్పుకడ్డీలా
ఏ పురుగులంటుకుండా బతకాలని.

## He was good at that time

Dr. C. Narayana Reddy

He was good at that time.
Before our marriage
With his searching looks
He used to measure the distance
The road which I used to walk.

Whenever unexpectedly encountered
He was quick to make a sacred offering
With the fragrant incense of his smiles.
The color of his mind it was not obvious then
He appeared to be a nice guy.
He was dying to marry me I know
But I did not marry to lie dead for him.
I dreamt of a person in him
Who shares truly and equally with me
The sweetness of a happy life
The bitterness of a suffering life.
I came to know when talking privately
Both our goals are in the same direction.
In those newly-wed days
Long embraces never stopped
Even during those three days of a month.
Every evening he lighted
The bed room with jasmines.
He used to pack his high priced affections
In the folds of Kanchi silk saries.
He was still good then.
Immersed in the environment
Created by his good nature
Disregarding the reluctance of my tired body
Welcomed every bite of his crude desire
Approaching as a hooded serpent.
Head was spnning with dizziness,
Holding my breath I used to bear
His breath of drunken odor.
Slowly those evenings receded into the past
Those jasmines stopped getting on to the bed.
He is a man after all
May be I did not suit
His uninterrupted animal desire.
The steps of those boots only after midnight
Disturbed the sleeping quarters
Pitying he was soaked in some mire
Made his bed ready before I went to sleep.
Time took its revenge.
Black money drunkenness gone to his head
Burst open and shamed him in public.
The good job he lost
Set smoke around his beaten ego,
For his blurred mind all was weird.
Whenever I came late from work
Intolerance swelled out of his piercing looks.
That male pig, accustomed to roll in mud,
Spilled mud on my character.
Impossible obscenities laid hand on me.
I too have enough strngth
To tear apart that many-layered male ego.
Is it necessary to become an animal
To subdue an animal?
Isn't one piercing look, like a whip, enough?
Or a big scream like a thunder?
Why attack, I thought, this mindless animal?
Leaving that house for ever
I took one new decision sharp as knife edge.
With a companion pure as a mirror
I will spend my life with all my heart.
If not, I shall live as a sword of fire
Letting no lowly creature touch me.

మీ యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా, మీ వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి

*కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.*




*Interest savings are based on a 30 year, $100,000 loan with an interest rate of 8.875% and a total payment of $1,100.*

U.S. MORTGAGE LENDERS

INCORPORATED

**BUYING OR SELLING A HOME ?**

BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

**MURTHY YERRAMILLI**

YOUR COMMUNITY REALTORS AT

**WEICHERT REALTORS ®**

908-297-0200
908-821-7309
908-405-8863
(PAGE 24 HOURS)

**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

# Home Owners



$ave $50,000 to $100,000

ON YOUR EXISTING HOME LOAN

*Without* **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

CALL:
908-297-0200
908-821-7309
908-405-8863
(PAGE 24 HOURS)

న్యూజెర్సీ కథల పోటీల్లో ఉత్తమంగా ఎంపికై
రూ.1000 గెల్చుకున్న కథ

# కొడుకో... కొమురన్నా

అక్కడున్న సిటీ బస్టాండులో నిల్చున్న నర్సమ్మ తను వెళ్ళాల్సిన బస్ కోసం రెండు గంటలుగా నిరీక్షిస్తోంది.

గుండె అదురుతున్నా, నిస్సత్తువ ఆవహిస్తున్నా, ఆ ఎర్రటి ఎండలో కాళ్ళు మలమల మాడిపోతున్నా లెక్కచేయనట్టు... తన కొడుకుని ఎప్పుడెప్పుడు వెళ్ళి చూస్తానా! అన్న ఆతృత ఆమె పొగచూరిన లోతైన కళ్ళల్లోకి పరిశీలనగా చూస్తే కనిపిస్తుంది.

రకరకాల అంకెల బోర్డుల్ని తగిలించుకుని ఎన్నో బస్సులు వచ్చి ఆగుతున్నాయి. కొన్ని ఆగకుండానే వెళ్ళిపోతున్నాయి. కొందరు బస్సు డ్రైవర్లు ప్రయాణికుల్ని ఆట పట్టిస్తున్నట్టుగా బస్సుని స్టేజీలో ఆపినట్లే ఆపి, వెంటనే చాలా ముందుకు తీసుకెళ్ళి ఆపుతున్నారు. అప్పటిదాకా బస్సులకై పడిగాపులు కాసిన జనం నోటికొచ్చిన బూతుల్ని తిట్టుకుంటూ బస్ వెనక పరిగెడుతున్నారు. తాము చేరాల్సిన గమ్యాలకు ఆలస్యం అవుతోందన్న అసహనం, చిరాకు వాళ్ళ మొహాల్లో స్పష్టంగా తెలుస్తోంది.

నర్సమ్మ ఉండుండి గుండెలోంచి ఉబికొస్తే దుఃఖాన్ని దిగమింగలేక చిన్నగా ఎవ్వరికీ వినిపించనట్టుగా ఏడుస్తోంది. తను గాంధీ హాస్పిటల్‌కు వెళ్ళాలి. సికింద్రాబాదుకేసి వెళ్ళాల్సిన బస్సులు అసలు రావడం లేదు. వయా సికింద్రాబాదు గుండా వెళ్ళాల్సిన బస్సులు ఒకటీ, అరా వచ్చినా పరిస్థితి భయంకరంగా ఉంది. బస్‌కి రెండు వైపులా వున్న ద్వారాలకి తేనెటీగల్లా మానవతుట్టెలూ ఉన్నాయనిపించేలా జనం.

నర్సమ్మని ఎవరూ ఎక్కనీయడం లేదు. ఎన్నో సార్లు ఎక్కడానికి ప్రయత్నించి, జారి పడబోయి, భయపడి వెనక్కి వచ్చేసింది.

"అయ్యో! కొమురన్నా... ఎట్లున్నవు కొడుకా! చిన్న నాటిరినంది నిద్రపోలేదు నాయనా. నీకు దెబ్బ దగిలి దవఖాన్ల షెరీకు జేసిండ్రని చెప్పినకాన్నుంచి కడుపుకోతరా... దేవుడా నా కొడుకు లేకుంట నేనెట్ల బతుకుతననుకున్నవ్? నా ప్రాణం దీస్కోని నా కొమురన్నను బతికియ్యి" చిన్నగా గొణుక్కుంటూ, ఆకాశంలోకి దృష్టి సారించి, తన రెండు చేతుల్ని గాల్లోకి జోడించి, ఏ దేవుడినో ప్రార్థిస్తోంది నర్సమ్మ.

అప్పసప్పనూ ఎదలు బాదుకుంటోంది.

గోమసు జగదీశ్వర రెడ్డి

అరవై సంవత్సరాలు నిండిన నర్సమ్మ హైదరాబాదుకు రావటం అదే తొలిమారు. మనిషి పొట్టిగా, ఎముకల గూడు శరీరంతో, కష్టించి కీసిన కనుగుడ్లతో... అప్పుడే పుట్టిన పిముకపిల్లలా కుంచించుకుపోయి వుంది.

తాను ధరించిన చిరుగుల చీర, రవిక ఎన్నాళ్ళుగానో ఆ శరీరానికి అంటుకుపోయినట్లుగా... దారిద్ర్యానికి ప్రతీకలుగా పోయి వున్నాయి.

ఇంత జన ప్రవాహాన్ని తన గత జీవితంలో ఎన్నడూ చూసెరగదు. రకరకాల మనుషుల్ని, వాహనాల్ని వింతగా చూస్తోంది. ఆకాశాన్నంటే హర్మ్యాల అంచుల దాకా చూపుని నిలపలేకపోతోంది.

బస్టాండ్‌లో ఎడమ ప్రక్కగానున్న ఇరానీ హోటల్ కేసి వెళ్ళింది. అక్కడున్న సర్వర్లని బ్రతిమిలాడి కొన్ని మంచినీళ్ళు తాగింది. తాగిన మరో పది నిమిషాలకే మళ్ళీ గొంతెండుకు పోయింది. అప్పటికే రెండు, మూడుసార్లు నీళ్ళు అడగటంతో హోటల్ వాళ్ళు విసుక్కోవటంతో, మరోసారి నీళ్ళడిగే సాహసం చేయలేకపోయింది. నర్సమ్మ తన వెంట తెచ్చుకున్న పాత చీరల మాసికల సంచిని క్రిందేసుకొని, కాస్సేపు కూర్చుంది. ఎండ వేడికి, వీచే వడగాల్పుకి మనిషి ఉడికించిన దుంపలా కమిలిపోయినట్టుగా వుంది.

"నా కొమురన్న ఎంత యాష్టయిపోతున్నడో, నన్ను కల్వరిస్తున్నడేమో..." కొడుకు గుర్తొచ్చే ప్రతిసారీ ఎవరో కడుపులో చేయి దూర్చి కెలికినట్లుగా వుంది నర్సమ్మకి.

ఏదో బస్ వచ్చి ఆగింది.

సంచిని తెచ్చుకొని లేవబోయింది. ఒళ్ళు తూలుతోంది. ఆగిన బస్సులోంచి ఏవో కేకలు. కొమురన్న వయసున్న కుర్రాడొకడు బస్సులోనుంచి క్రిందకి దూకేడు.

"చోర్...చోర్" గట్టిగా అరుస్తూ ఐదారుగురు వాడిని తరిమి, చేజిక్కించుకున్నారు. ఉర్దూలో తిడుతూ అందరూ వాణ్ణి ఇష్టం వచ్చినట్టు తంతూ, కొట్టడం మొదలెట్టారు. ఒకడు చెప్పుతీస్తే, మరొకడు బెల్టు తీసేడు.

ఆ దృశ్యం చూసిన నర్సమ్మ తల్లడిల్లిపోయింది.

"అయ్యో! నాయనా... గట్ల కొట్టకుండ్రి బిడ్డా... మీ కాల్మొక్త. ఇడిసి పెట్టుండ్రి, యా అమ్మగన్న బిడ్డనో" నర్సమ్మ మాటల్ని ఎవరూ పట్టించుకోలేదు. వాళ్ళని విడిపించే సాహసం కూడా ఎవరూ చేయలేదు.

తర్వాత ఆ కుర్రాడు స్పృహ తప్పుతుండగా, కాలరు పట్టుకుని ఈడ్చుకుంటూ దగ్గరున్న పోలీస్ స్టేషన్‌కేసి వెళ్ళారు.

నీరసించిన నర్సమ్మ మళ్ళీ వంచి మీద కూర్చుంది. చిరుగుల కొంగుని తీసి తలమీదుగా కప్పుకుంది.

నర్సమ్మ హైదరాబాదుకు వంద కిలోమీటర్ల దూరంలో వుండే పాలమూరికి దగ్గర్లో ఉన్న చిన్న పల్లెలో ఉంటుంది. ఆ ఊరి చిన్నారెడ్డి రెండేళ్ళ క్రితం ఊరి కూలీలను 'బంతిగట్టి' హైదరాబాదుకి తీసుకొని వచ్చేడు. అందులో కొమురన్న కూడా ఒకడు.



నర్సమ్మకి నలుగురైదుగురు పిల్లలు పుట్టి, పోయేక కొమురన్న బతికి బట్టకట్టేడు. చిన్నారెడ్డి తండ్రి పెద్దిరెడ్డి దగ్గర పాలకాపుగా పనిచేసిన నర్సమ్మ భర్త, కొమురన్న ఏడాది వంటి పిల్లాడిగా వున్నప్పుడు, పొలం దగ్గర పాముకాటుకి బలయిపోయేడు. ఉన్న ఒక్క కొడుకునీ కంటి రెప్పలా కాపాడుకొచ్చిన నర్సమ్మ, వాడికోసమే తను జీవిస్తున్నానని చెప్పకుంటుంది తెలిసిన వారందరితో.

కొమురన్నకి ఆరోయేడు వచ్చేసరికే పెద్దిరెడ్డి దగ్గర 'గాసానికి' కుదిర్చింది. కొడుక్కి పదహారేళ్ళు వచ్చేసరికి పరిస్థితులు చాలా మారిపోయాయి. వర్షాభావం వల్ల పంట పొలాలు బీడు వారటంతో కూలీలని 'పాలమూరి లేబర్'గా బంతిగట్టి, పట్నానికి వలస తీసుకొచ్చి, హర్మ్యాలు నిర్మించే లాభసాటి వ్యాపారంలోకి దిగిన చిన్నారెడ్డి ఆ నేపథ్యంలో కొమురన్నని పట్నం తీసుకురావటం జరిగింది.

ముందురోజు ఉదయం నుండి పరిగేలో కలుపు తీయటానికి వెళ్ళిన నర్సమ్మ సాయంత్రం ఊసూరుమని గుడిసెకి రాగానే పెద్దిరెడ్డి జీతగాడు రాజన్న వచ్చి చెప్పిన విషయానికి గుండె పగిలేలా ఏడుస్తూ, నెత్తి బాదుకుంది.

కొడుకు మళ్ళీ గుర్తుకురావటంతో... ఆ ఎండలోనే గజగజ వణికిపోయింది నర్సమ్మ. తనొచ్చి రెండు గంటలు దాటింది. పొద్దు ఎక్కే కొద్దీ జనం పగిలిన పుట్టల్లోంచి గుంపులుగా తరలివచ్చిన ఉసుళ్ళలా ఆ బస్టాండు నిండా ముసురుతున్నారు.

కొద్ది దూరంలో పక్క బండిమీద కూర్చున్న కుష్ఠువాణ్ణి లాక్కెళ్తూ, వాడి భార్య చిల్లర డబ్బుల్ని అడుక్కుంటోంది. మరో పక్కన ఇద్దరు గుడ్డి వాళ్ళు చేతుల్ని చాచి, పాటలు పాడుతున్నారు.

వాహనాల హారన్ల మోతలు చెవుల్లో పిరంగీల్ని పేలుస్తున్నట్లున్నాయి.

"ఇయ్యాల నా కొమురన్న కాడికి పోనునా... ఎవరన్న బస్సెక్కిస్తే బాగుండే... ఎప్పుడ్నచిగిన సీదరించుకొనుడే..." తనలో తను అనుకుంటూ మట్టా ఓ మారు కలయచూసింది.

కొద్దిదూరంలో వుండి ఎప్పట్నుండో నర్సమ్మని గమనిస్తున్న ఆటో డ్రైవరు ఆమెకేసి వచ్చేడు.

"ఎడికి పోవాలె" గద్దిస్తున్నట్టుగా అడిగేడు.

"గాంధి దవఖాన్ల నా కొడుకును సెరీక్ జేసిండ్రయ్యా, నాప నేపట్నుంచి నిలవడ్త నాయనా, నీ కాల్మొక్త జెర గా దవఖానకాడ ఇడ్సపెట్టునా" నర్సమ్మ ఎవరో అన్నయుకో చెప్పకున్నట్టు దీనంగా మొరపెట్టుకుంది.

"పెచ్చై రూపాయలయితద్" ఇవ్వగలవా అన్నట్లు చూసేడు.

"గట్లనకు బిడ్డా, పది రూపాయలున్నయి. గవి తీసుకో! కష్టంల్నున్న" ఏడు పెగవచ్చుకొస్తుండగా, మాటని పణికిస్తూ అంది.

"చెల్... పో, బస్సుల పో" ఒక్క కసురు కసిరి వెళ్ళేడు వాడు.

దిగాలుగా వుండిపోయింది. పేదతనమంత



నిక్కష్టం మరోపాటి లేదనుకుంది. పల్లెటూర్లో తోటి మనిషికి కనీసపు సహాయం, ప్రేమ దొరుకు తాయనుకుంది.

మనుషుల మధ్య వ్యత్యాసాల్ని, డబ్బు తార తమ్యాల్ని బేరీజు చేసుకోవడానికి ప్రయత్నించిన నర్సమ్మకి పల్లెదొరల దోపిడీకి, పట్నం కూడా తీసిపోదని అర్థం చేసుకుంటోంది.

అసలు హాస్పిటల్ వరకూ నడిచి వెళ్తే మంచి దనుకుంది నర్సమ్మ. అంతవరకూ ఆ ఆలోచన ఎందుకు రాలేదో... అనుకుని మధనపడింది. ప్రక్కనున్న మనిషిని ధైర్యం చేసి దారి అడిగింది.

నర్సమ్మకేసి వెర్రిదాన్ని చూసినట్టు చూసేడతను.

"యావూరమ్మా నీది? అబిడ్స్ అనుకున్నవా! నాంపల్లి అనుకున్నవా... నడిచి పోనీకె. సికింద్రా బాద్ చాన దూరముంది. నడ్వలేవ్, బస్సుల పోనీకె పైసల్లేకపోతే... ఇస్త" కొంత దయతల్చినట్లున్నాడు.

"అయ్యో! దుద్దున్నయి నాయనా, ఒక్కదాన్ని, చాతగాకుంటున్నది. ఇగో బస్సెక్కాల్నంటే పాణం బోతున్నది. ఎక్కనిస్తలేరు ఎవ్వరుగూడ..." గోడు వెళ్ళబోసుకుంది.

"దానికి నేనేం జేయాలె. ఎట్లనో ఎక్కిపో వాలె" తన పని అది కాదన్నట్టుగా నిస్సహాయతను చాటేడతను.

వీళ్ళ సంభాషణ వింటున్న ప్రక్క మనిషి మధ్యలో కల్పించుకున్నాడు. "అసలు ఎవర్నని ఏం లాభం? పూనేలో, ముంబాయిల్లో అక్కడక్కడా 'క్యూ' సిస్టమ్స్ వున్నాయి. మన ఆంధ్రప్రదేశ్‌లో అంతా ఇంతే! వరుసగా నిల్చుని బస్సు ఎక్కడం, ఓ క్రమంలో దిగటం అంటూ ఎక్కడా లేదు. చీమలంత మెదడయినా వీళ్ళకు లేదండీ! అంతా గొర్రెల మంద టైపే!" అతనోమారు గొంతు సవరించుకుని మళ్ళీ మొదలుపెట్టేడు.

"ఈ ప్రభుత్వం జనాభాని ఎట్లాగూ కంట్రోల్ చేయలేదు. మతానికో చట్టం ఈ దేశంలో. దేశ వినాశనానికి అదుపులేని జనాభా ఓ కారణం. ఇద్దరు కంటే ఎక్కువ పిల్లల్ని కంటే పనిష్మెంట్ ఇచ్చే చట్టానొకదాన్ని తగలెట్టొచ్చుకదా! పెట్టరు. ఎందుకంటే ఓట్లు రావని భయం. ఓట్లు రాకపోతే గెలవరు. గెలవకపోతే... కుంభకోణాలు, దోపిడీలె ట్లాచేయాలో తెలీదు. ఇదీ ప్రభుత్వం నిర్వాకం. రష్‌గా వున్న బస్టాపుల్లో పోలీసుల్నయినా పెట్టి కొన్నాళ్ళు క్యూ పద్ధతిని నిర్వహించొచ్చుకదా! కనీసం పోలీసుల భయం వలన కొన్నాళ్ళకి అందరిలో క్యూ పద్ధతి అలవాటు కావచ్చు. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలూ, ముసలివాళ్ళూ, అంగవైకల్యం గలవారూ... ఈ బస్సుల్లో ఎట్లా ఎక్కగలరు? మన రాజ కీయ నాయకులు కార్లలో తిరగటం మానిమేసి, ఓ వారం రోజులపాటు సిటీ బస్సుల్లో తిరిగితే... తెలిసేది. ఎవ్వరికయినా తనదాకా వస్తేగానీ తెలీ దంటారు" అతను బస్ స్టాప్‌లో వున్నావన్న దివికి మర్చిపోయి వీరావేశంతో ఉపన్యసిస్తూ అరవటంతో ఆయన చుట్టూ జనం మూగేరు.

అతనికి ఏమయ్యిందో అర్థంగాక బిక్కచచ్చినట్టు చూస్తుండిపోయింది నర్సమ్మ.

"ఊహూ, లాభం లేదండి! ఈ వ్యవస్థని మార్చటం ఎవ్వరితరం కాదు గాక కాదు..." ఇంకా ఏదో చెప్పబోతుండగా తను వెళ్ళాల్సిన బస్ రావ టంతో ఆవేశాన్ని అదుపులోకి తెచ్చుకుని, ఇనుప రజను ముక్క అయస్కాంత ముద్దని అంటు కుపోయినట్టు పరిగెత్తికెళ్ళి బస్ వెనక ద్వారానికి వేలాడబడ్డాడు.

నర్సమ్మ ఎండవేడికి తట్టుకోలేకపోతోంది. మనిషి మూర్ఛబోవటానికి సిద్ధంగా ఉన్నట్టు అటూ ఇటూ తూలుతోంది. ఉదయం నుండి గుప్పెడు మెతుకు లైనా కడుపులోకి పోలేదు... నీరసం ఆవహిస్తోంది.

తనలాగే ఇద్దరు ముసలివాళ్ళు అరగంట నుండి నిరీక్షిస్తూ... బస్‌లను ఎక్కే ప్రయత్నం చేస్తూ, ఎక్కలేక వెనక్కి వచ్చి నిల్చుంటున్నారు. గంట క్రితం నుండి ఆరుసురు చిన్నపిల్లల్తో అక్కడ నిల్చుని వున్న గర్భిణీ స్త్రీ బస్‌లో ఎక్కజాలక చివరికి ఆటోలో వెళ్ళిపోయింది. నర్సమ్మ మాత్ర హృదయం ఓ పక్క తల్లడిల్లుతున్నా... పరిస రాల్ని పరికిస్తోంది. ఎంతో ఆలస్యంగా వచ్చిన బస్సుని, అందులోకి ఎక్కనివ్వకుండా తోసేసే జనాన్ని ఆమె తన భాషలో తిట్టుకుంటూ ఆటో ఎక్కడం... నర్సమ్మ గమనించింది.

రాజన్న రాత్రి చెప్పిన కొడుకు విషయం నర్సమ్మ చెవుల్లో ఇంకా మార్మోగుతూనే వుంది.

"నర్సమ్మో! చిన్నదొర పట్నంకెళ్ళి ఫోన్ జేసిం దంట. కొమురన్న నెత్తిన ఇట్క పెల్లవడ్డదంట. నీవు నస్కుల బస్సుకు లేసిపో. దవఖానకాడ మనోళ్ళెవరన్న వుంటడు... నిన్ను కల్వరిస్తున్నడంటని ఫోన్ల జెప్పిండంట దొర... చిన్న దొర్సాని నీకు చెప్పిరమ్మన్నది..." రాత్రంతా కొడుకుని తలచుకొని ఏడుస్తూనే వుంది తను. ప్రక్కనున్న గుడిసెల్లోని కూలీలు నర్సమ్మకు ధైర్యం నూరిపోసి, హైద్రాబా దుకు ఎలా వెళ్ళాలో చెప్పి, తలా కొన్ని పైసల్ని పోగుజేసి ఇచ్చేరు. పట్నం రావడానికి రెండు కిలోమీటర్ల దూరం నడవాలి గనక, తొలి కోడి కూసినప్పుడే బయల్దేరి నేషనల్ హైవేకి చేరిన నర్సమ్మ మొదటి బస్‌ను మిస్సవకుండా రాగలిగినా... వచ్చి మూడు గంటలకు పైగానే అవుతున్నా... తను దిగిన స్థానంలోనే వుంది.

చెమటకి ఒళ్ళు పేలిపోతుంది.

సరిగా నోట్లోంచి మాటకూడా రావటం లేదు. కనుగుడ్లు మరింత లోతుకు వెళ్ళాయి. ఏడ్వటానికి కూడా శక్తి సన్నగిల్లింది.

కొమురన్న చిన్నతనం అంతా గుర్తొచ్చింది.

"నెత్తిన ఇటిక పెల్ల వడ్తె... ఏంగాకుంటున్నదా... నెత్తివగ్లి రక్తం ఎంతపారిపోయింది నాయనకు...

# Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# VIJAYA CORALS

**CORALS/PINK CORALS,JADES,PEARLS**

*AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS*
*TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS*
CORAL ROSES,JADE LEAVES
GRADUATED CULTURED PEARL NECKLACES
*OTHER COSTUME JEWELRY*

AT DISCOUNT PRICES

CALL VIJAYA
BY APPOINTMENT ONLY
MAIL ORDERS ACCEPTED
**(718) 523-4022**

# CALL INDIA FOR 59¢ / MIN

ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

**No** Activation Fees
**No** Added Surcharge
**No** Switching Present Carrier
**No** Monthly Fees
**No** Fine Print
**No** Minimum Usage Required

SEND YOUR CHECK OR MONEY ORDER TO:

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

DOMESTIC LONG DISTANCE LOW RATE
CARDS ALSO AVAILABLE

# భారత స్వాతంత్ర్యోదయ ప్రతిభ

– పాలన, Columbus, OH

"రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం మాది!" అని విర్రవీగి పరిపాలనా చక్రం త్రిప్పిన ఆంగ్లేయ శక్తులు, సుమారుగా రెండు వందల సంవత్సరాలు ఏకధాటిగా భారతదేశాన్నేలి, పెంచిన తల్లిని విడువలేని బిడ్డల్లా భరతమాతని వీడి, 1947 ఆగష్టు 15 వ తేదీని ఆమెను తమ చెరసాలనుండి స్వతంత్రురాలను గావించారు. 1857 లో రాజుకున్న సిపాయిల కలహము మొదలుకుని, భారత స్వాతంత్ర్య పోరాటం 1947 వరకూ సాగింది. ఈ సంగ్రామములో ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు పాల్గొనటమే కాకుండా తమ జీవితాలను కూడా అర్పించారు. ఆ వీరులందరూ మనకిచ్చిన అపురూపమైన కానుకమే మనమందరమూ ప్రస్తుతము విచ్చలవిడిగా అనుభవిస్తున్న "భారత స్వాతంత్ర్యం". "మనమెంతవరకూ భారతదేశాన్ని పరిపాలిస్తామో, అంతవరకూ మనం ఎదురులేని శక్తిగా ప్రపంచంలో చలామణీ అవుతాం. మనం భారతదేశాన్ని పోగొట్టుకున్న మరుక్షణమే మూడవ తరగతి శక్తిగా దిగజారిపోతాం!" అని 1901 లో కర్జన్ అన్న వాక్యాలు చరిత్రలో బిక్కు బిక్కుమంటూ కనిపిస్తున్నాయి. 1808 లో East India రేవుని ఇంగ్లాండులో బ్రిటిష్ వారు నిర్మించక పూర్వమే, 1726 లో London నగరంలో East India Company కార్యాలయ భవనాన్ని నిర్మించారు. ఈ కట్టడాలు ప్రస్తుతం ఆంగ్లేయులు తమ గర్వాన్ని చాటే చిహ్నాలైపోయాయి. వాణిజ్య కాంక్షచే ఊరేగే ఆంగ్లేయులు వలస వచ్చి, భారతదేశములో స్థిరపడి, దేశాన్ని కైంకర్యం చేసుకుని, ప్రజల్ని అమాయకుల్ని చేసి, కుయొత్తులలో, విదేశీ సారాయి మత్తుల్లో, తుపాకీ శక్తుల్తో దాస్యులను చేసి పీడించారు. ఇవన్నీ చరిత్రలో కలిసిపోయినా, హూగ్లీ నదీ తీరాన్న, 1800-1825 సంవత్సరాల మధ్యలో నిర్మించిన వాణిజ్య రేవులు, ఇప్పటికీ, మన చరిత్రలోనే కాకుండా, మన సాంఘిక జీవిత పుట్టాలలో కూడా మనల్ని వెక్కిరిస్తున్నాయి. 1757 లో రాబర్టు క్లైవ్ ప్లాసీ యుద్ధములో పోరాడిన తదుపరి, బెంగాల్ విభజనలో ప్రారంభమైన బ్రిటిష్ వారి భారత పరిపాలన, 1947 ఆగష్టు 15 వ తారీఖు వరకూ అలసిపోక, ఎదురులేక ముందుకు సాగింది.

"ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వ కారణం? నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం!" అన్న శ్రీ శ్రీ గారి మాటలు, ఆంగ్లేయుల భారత సామ్రాజ్య పాలనా విధి చదివినప్పుడైనా, విన్నప్పుడైనా గుర్తొస్తూ వుంటాయి. నౌకర్లుగా, చౌకీదార్లుగా, గుమాస్తాలుగా, తుదకు కాళ్ళ వేళ్ళ గోళ్ళు తీసేవాళ్ళుగా మనసులు లేని మనుషులుగా భారతీయుల్ని బ్రిటిష్ అధికారులు తయారుచేసుకుని, వాడుకొని, జీవరసాన్ని, వారి నవరసాల్లో అష్టరసాల్ని జుర్రుకుని త్రాగి, ఒకే ఒక్క రసం, శోకరసాన్ని భారతీయులకు వదిలేశారు. ఆంగ్లేయులు వేసిన దాస్య శృంఖలాల నడుమ భరతమాత దీనంగా కన్నీరు కార్చి శుష్కించిందే! భారతమాత బిడ్డల్ని "Indian Niggers" అని వెక్కిరింపుగా పిలిచి పనులు చేయించుకున్న ఆ ఆంగ్లేయ అధికారులు కనపడరే ఇప్పుడు! George Washington కి పోరాటంలో లొంగిపోయిన తరువాత, పిట్ట్ అనుమతి ప్రకారం, కారన్వాలీస్, భారతదేశానికి గవర్నర్ జనరల్ గా అధికారంలోకి వచ్చాడు. 1793 లో, కారన్వాలీస్ ప్రవేశపెట్టిన పన్నులు వసూళ్ళ పథకం, ఆనాడు సంఘంలో అలజడులు లేవదీసింది. నిజానికి, భారత స్వాతంత్ర్య పోరాటం, బ్రిటిష్ వాళ్ళు భారతదేశంలో అడుగుపెట్టి, అధికారం చలాయించిన రోజునుండే మొదలయింది అనడంలో సంకోచము ఎంత మాత్రం లేదు. 1803 లో వెల్లెస్లీ అధికారంలో, భారతదేశంలో బ్రిటిష్ పరిపాలనకు గట్టి పునాదు పడింది అని చెప్పుకోవచ్చును. వెల్లెస్లీ నిర్మించిన Fort William College, అప్పట్లో బెంగాలీ వారిలో స్వాతంత్ర్య సంగ్రామ చైతన్యము, మిగతా భారతీయులలో రాక మునుపే, తీసుకొని వచ్చినదని చరిత్రకారులు చెప్పుచున్నారు. తమ పనులు సక్రమముగా చేయుటకు భారతీయులకు బ్రిటిష్ వారు ఆంగ్లేయ విద్యా బోధన చేయుట మూలముగా, భారతీయులలో స్వాతంత్ర్య పోరాట తృష్ణ పెరిగినది. ఎంతటి కారు మేఘానికైనా ఒ

వెండి అంచున్నట్లు, దురాశాపాలకులైన బ్రిటిష్ వారిలో, కొందరు అధికారులకైనా మంచి మనస్సులు కలవని చరిత్ర చెపుతోంది. అట్టి అధికారులలో విలియం బెంటిక్ (1828-1835) ఒకడు. భారతదేశములో "సతీ సహగమనము" ఆ రోజులలో విపరీతముగా ప్రబలియున్న సాంఘిక దురాచారము. బెంటిక్ గవర్నర్ జనరల్ గానే కాకుండా, ఒ సంఘ సంస్కర్తగా సతీ సహగమనమునకు స్వస్తి చెప్పే దీక్షను బూనినాడు. బెంటిక్ పాలనలో భారత సంఘముపై పాశ్చాత్య ప్రభావము పడుట మొదలైనది. ఒక వైపు ఆంగ్లేయులు భారతదేశంలో ప్రజలను అధికారమదంతో పీడిస్తూ వుంటే, ప్రజలు మూర్ఖులై దురాచార అంధకారంలో అంధులై తమను తామే ఆహుతి చేసుకుంటున్న సమయంలో, భారతమాతని బ్రిటిష్ పాలకుల బంధీ నుండి విడుదల చేసేదెవ్వరు?

అప్పట్లో ప్రబలియున్న సాంఘిక దురాచారాలు, అనాచారాలు, అర్థం పర్థం లేని ఆచారాలు ఇప్పుడు కూడా భారతదేశంలో, యాభై ఏండ్ల స్వాతంత్ర్య పరిపాలనలో అంతం లేకుండా అమాయకుల జీవితాల్నెన్నో బలి తీసుకుంటున్నాయి. స్వతంత్రం వచ్చిన తరువాత, యాభై సంవత్సరాలుగా ఆ పవిత్ర ప్రసాదాన్ని భోజనంగా ఆరగించి, ఆనందించిన భారతదేశ పరిపాలకులు, నాయకులు, ప్రజలు, శతాబ్దాలుగా దేశంలో తాండవిస్తున్న సాంఘిక దురాచారాల్ని రూపుమాపాలి అని ఏక కంఠంతో శపథం చేయరా? థగ్గులు దారినపోయే వారిని పట్టుకుని, బంధించి, కాళికా దేవికి బలి యిచ్చు చుండిరే! బెంటిక్ నాయకత్వాన్న, కేప్టెన్ విల్లియం స్లీమన్, థగ్గుల్ని వేటాడి, 1829 లో వారిని అంతము చేసెను కదా! మతం పేరిట దురాచారాలు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత, యాభై సంవత్సరముల ప్రజాస్వామ్య పరిపాలనలో కనుమరుగయినవా? రాజకీయ వినాయకులు రామ మందిరమంటూ అయోధ్య మసీదుని పడగొట్టబోయి యెందరి అమాయకుల ప్రాణాల్ని ఆరగించారు మొన్న మొన్ననే!

నాలుగే నాలుగేండ్లు బ్రిటిష్ అధికారిగా భారత సామ్రాజ్యంలో పని చేసిన మెకాలే (1834-38) విద్యాబోధన సంస్కరణలు చేసినాడు. అతను చేసిన విద్యాబోధన పథకాల వలనే భారతదేశంలో పాశ్చాత్య పంథాలో పాఠశాలలలో విద్య నేర్పటం మొదలైంది. మెకాలే చేసిన మరొక్క బృహత్కార్యం - భారతదేశానికి న్యాయ నిబంధనలు, చట్టాలు ప్రవేశపెట్టడం. ప్రస్తుతం చలామణీ అవుతున్న భారత న్యాయ సంస్థ మెకాలే ప్రసాదించినదే. సుమారు 160 సంవత్సరాలు గడచినవి మెకాలే ఓ నిర్ణీతమైన భారత న్యాయ సంస్థ ప్రవేశ పెట్టిన తరువాత. స్వాతంత్ర్యము వచ్చి యాభై సంవత్సరములు సునాయాసముగ దొర్లినవి. ప్రస్తుత భారతీయ న్యాయ సంస్థలు అన్యాయ సంస్థలుగా మారినవి. న్యాయాలు, చట్టాలు, వాటికి అర్థాలు భారత దేశంలో అగుపడవు. న్యాయానికి బద్ధులమై యుండాలని సంఘంలో తొంభై శాతానికి పైగా పౌరులకు ఆశయం, ఆలోచనలు లేవు ప్రస్తుతం. భరతమాత తన స్వాతంత్ర్య కాయాన్ని అన్యాయ సముద్రంలో ముంచి, ఊపిరాడక వుబ్బి తబ్బిబ్బై ప్రస్తుతం ఆనందిస్తోందా?

డలహౌసీ (1848-1856) గవర్నర్ జనరల్ గా ప్రవేశపెట్టిన భారతీయ రైల్వే సంస్థ కేవలం బ్రిటిష్ వారి పరిపాలనా శక్తికే కాక, భారతీయులు ప్రస్తుతం "ప్రపంచంలో పేరెన్నిక గన్న పెద్ద రైల్వే సంస్థ - భారతీయ రైల్వే!" అని చాటుకునే తమ గర్వానికి, గొప్పలకు చిహ్నంగా మిగిలిపోయింది. అందరు గవర్నర్ జనరల్ లలో, అతి చిన్నవాడైన డలహౌసీ నిర్మించిన భారతీయ రైల్వేలు ఎంతగానో యెదిగాయి. ప్రజలకు యెంతగానో సహకరిస్తున్నాయి. కానీ, అన్ని రంగాల్లో చేరినట్లే, భారతీయ రైల్వే సంస్థలో కుడా అన్యాయం, అరాచకం చోటు చేసుకున్నాయి. "కంచే చేనుని మేస్తే!" అన్నట్లు, రైల్వే అధికారులే సంస్థను భుజిస్తే, సామాన్య భారతీయులకు ప్రయాణ సౌకర్యాలను ఒసగేదెవ్వరు? "స్వతంత్రాన్ని అనుభవించి, సద్వినియోగం చేసుకునేందుకు, దేశంలో ప్రజలు తయారవ్వాలి!" అని నెహ్రూగారు చెప్పిన మాటలు చెవులలో ఇంకా మ్రోగుతున్నాయి.

"కాన్పూర్ మారణకాండ!". పార్కర్ చిత్రించిన ఆ చిత్రం చూస్తూ వుంటే హృదయం తరుక్కుపోతుంది (1858-59). భారత చరిత్రలో పేరుపడిన ఘట్టం - కాన్పూర్ మారణకాండ. ఎందరో ఆడువారు, బిడ్డలు ప్రాణాలు కోల్పోయారు. కేన్నింగ్, ఆఖరి గవర్నర్ జనరల్ గా, మొదటి వైస్రాయిగా (1859) పనిచేసిన రోజులివి. బ్రిటిష్ వారు

First Prize Winner in the 1997 Telugu Short Story Competion conducted by Vanguri Foundation of America, Inc.

# ''తెమీనచా-నమీతెచా''

సత్యం మందపాటి

అనగా అనగా ఒక అడవి. ఆ అడవి పేరు కొత్త అడవి. ఇది మరి కొత్త అడవి అయితే, పాత అడవి ఎక్కడ వుంది అని అడగకండి. ఇంకొక పేరా అయిన తర్వాత ఆ విషయం చెబుతాను.

ఆ అడవిలో, అది చారల గాడిదలు ఉండే చోటు. చారల గాడిదలు అంటే ఇంగ్లీషులో జీబ్రాలన్న మాట. ఇంగ్లీషులో నిజంగా జీబ్రాలు అనరు. తెలుగు వాళ్లు ఇంగ్లీషులో అలా అంటారు. అదే మలయాళీలు అయితే సీబ్రాలు అంటారు. తమిళులు సరిగ్గానే పలుకుతారు. కానీ అది తెలుగులో వ్రాసేటప్పుడు 'జీబ్రా' అని వ్రాస్తాం. ఎందుకంటే జీబ్రాలోని 'జీ' మన తెలుగు లిపిలో లేదు కనక.

సరే - ఆ జీబ్రాలు కొత్త అడవిలో సుఖంగా జీవిస్తున్నాయి. అది కొత్త అడవి అనటానికి కారణం వుంది. అంతకు ముందు, ఆ జంతువులన్నీ చాల దూరంగా వున్న పాత అడవిలో, అందమైన ఒక నది ఒడ్డున ఉండేవి. అక్కడ జీబ్రాల జనాభా మరి ఎక్కువయిపోవటంతో, ఆక్కడ వున్న గడ్డి చాలకపోవటంతో, అవకాశాలు తక్కువయి పోయాయి. ఎక్కడ అవకాశాలు ఎక్కువగా వున్నాయి అని మంచి ప్రదేశాలకోసం వెదుకుతే, ఈ కొత్త అడవి కనపడింది. కొత్త అడవిలో గడ్డి చాల ఏపుగా పెరిగి వున్నది - ప్రక్కనే మంచి నీరు. శుభ్రమైన పరిసరాలు. దానితో ఉత్సాహవంతులూ, ఆశాజీవులూ అయిన కొన్ని జీబ్రాలు కొత్త అడవికి వచ్చాయి. అక్కడ చాల సుఖంగా వున్నాయి. అవకాశం వచ్చినప్పుడల్లా, పాత అడవినుంచి, కావలసిన వాళ్లను, తెలసిన వాళ్లను - కొత్త అడవికి తీసుకు వస్తున్నారు. దాని ఫలితంగా కొత్త అడవికి, కొద్ది సంవత్సరాలలోనే చాల జీబ్రాలు చేరాయి.

మిగతా జంతువులతో కలసి మెలసి తిరిగినా, జీబ్రాలు అన్నీ కలసి కట్టుగా వుంటూ, ఆ క్రొత్త ఆడవికే కొత్త అందాలు తెచ్చి, మంచి పేరు తెచ్చుకున్నాయి.

ఒకసారి, జీబ్రాలు అన్నీ సంతోషంతో పండుగ జరుపుకుంటున్నప్పుడు, పాత అడవినుంచి అక్కడి జీబ్రాల నాయకుడు వచ్చాడు. ఆ పండుగ ఉత్సవాలలో, అందరూ కలసి ఉత్సాహంగా పాల్గొన్నారు.

పాత అడవి నాయకుడి ప్రక్కన చేరి, అతని కటాక్షంకోసం ఎదురుచూస్తున్న, కొన్ని జీబ్రాలు - నది ఒడ్డున అతని చుట్టూతా చేరి అతని మాటలు విన సాగాయి.

''అన్ని జీబ్రాలు ఒకటి కాదు. వాటిలో తేడాలు వున్నాయి. మనం రాజవంశానికి చెందిన జీబ్రాలం. మిగతా జీబ్రాలు వట్టి 'ఏబ్రాసీ' జీబ్రాలు. కనుక ఆ 'ఏబ్రాసీ' జీబ్రాలమీద, మన గొప్పతనం చూపించాలి - మనతో కలసి మెలసి ఉండే అర్హత వాళ్లకి లేదు!'' అని ఆ పది జీబ్రాలకూ పురి ఎక్కించాడు.

వాటిలో మూడు జీబ్రాలకు ఆ మాటలు నచ్చలేదు - ''పాత అడవిలో అలాటి తేడాలు వున్నాయికానీ, ఇక్కడ అలాటి వేమీ లేవు, ఇది కొత్త అడవి. మావన్నీ కొత్త భావాలు. మా ఉద్దేశ్యంలో అందరూ ఒకటే - మీరే ఇంకా పాతకాలంలో ఉన్నారు'' అన్నాయి.

ఈ పండుగ ఉత్సవాలు తన ఆధ్వర్యంలో నడిపించిన పెద్ద జీబ్రా - ''మనం ఏ అడవిలో వున్నా-మనభావాలు ఒకటే. మనలో తరతరాలుగా జీర్ణించుకుపోయిన భావాలు మారవు. మారకూడదు. మీకు ఆయన చెప్పింది యిష్టంలేకపోతే - తోక వూపుకుంటూ వెళ్లిపోండి - మేము ఏమి అనుకోము! '' అన్నాడు.

ఆ మూడు జీబ్రాలు ఈసడింపుగా చూసి, వెళ్లిపోయాయి. తోక ఊపుకోకుండా వెడదామనుకున్నాయి కాని, నడుస్తూంటే అలవాటు ప్రకారం తోకలు వూగుతూనే వున్నాయి.

పాత అడవి నాయకుడు అన్నాడు -''మన జాతిపేరు 'తెమీనచా' జాతి. అంటే మేలుజాతి. మిగతా జాతి 'ఏబ్రాసి' జీబ్రాలను కొంచం దూరంగా వుంచండి!

చివరగా పడుకుని, నెమ్మదిగా గడ్డి నెమరు వేస్తున్న పిల్ల జీబ్రా - గడ్డి చాల సేపటినించీ నెమరు వేస్తున్నానుకదా, యిక చాల్లే అనుకుని - ఆ గడ్డిని మింగేసి, బ్రేవ్ మని త్రేన్చి - అడిగింది - ''నాకొకటి అర్థం కాలేదు, 'తెమీనచా' అంటే ఏమిటి-'' అని.

ఎవరూ మాట్లాడలేదు.

పెద్ద జీబ్రామాత్రం, ఆమాత్రం నీకు తెలీదా అన్నట్టు చూసింది పిల్ల జీబ్రాను.

'' తెమీనచా అంటే మేలు జాతి అన్నారు మీరు - కానీ తెమీనచా అంటే అర్థం ఏమిటీ అని'' సాగదీసింది పిల్లజీబ్రా, కంటిమీద ఈగవాలటంతో, కళ్లు టప టపా ఆర్పి.

పాత అడవి నాయకుడన్నాడు - ''ఈ అడవిలో, పెద్దగా చెప్పటం మంచిది కాదు. చెట్లకు చెవులుంటాయి - తెమీనచా అంటే - - '' పెద్ద జీబ్రా చెవిలో చెప్పాడు రహస్యంగా.

పిల్ల జీబ్రా అసహనంగా తోక వూపుతూ అన్నది ''నాకు చెప్పవా?'' అని.

పెద్ద జీబ్రా - అందరివేపూ ఒకసారి నిశితంగా చూసింది. తలవూపి, ముందు పిల్లజీబ్రా చెవిలో చెప్పింది. తర్వాత అక్కడవున్న మిగతా జీబ్రాల చెవిలో చెప్పింది.

''అది దీని అర్థం. మనందరం ఒకటేనని 'తెమీనచా' జాతి జీబ్రాల చెవుల్లో చెప్పండి. పైకిమాత్రం అనకండి - చెప్పానుగా చెట్లకు చెవులుంటాయని'' అన్నది.

పిల్ల జీబ్రా చెట్ల వేపుచూసింది, వాటికి చెవులెక్కడున్నాయా అని.

ఆరోజునుంచీ, 'తెమీనచా' జీబ్రాలు, తమ ఆధిక్యాన్ని చూపిస్తూ, తమ జాతివారిని గౌరవిస్తూ, మిగతా జీబ్రాలను యథాశక్తి అగౌరవిస్తూ, వాళ్లని చిన్నచూపు చూడటం సాగించాయి.

తరువాత కొన్నాళ్లకు - పాత అడవిలో పోట్లాటలువచ్చి, ఆ నాయకుడిని, వినాయకుడ్ని చేసి ఒక మూల కూర్చొ పెట్టాడు కొత్తనాయకుడు. కొత్తనాయకుడు పాత అడవికి కొత్తగా నాయకుడయాడు.

అదే సమయంలో కొత్త అడవిలోని 'ఏబ్రాసి' జీబ్రాలలో ఒక పదిమంది, పండుగ ఉత్సవాలు చేసుకుంటూ - కొత్త నాయకుడిని కొత్త

అడవికి ఆహ్వానించారు. కొత్తనాయకుడు చాల సరదాగా అందర్నీ నవ్వించి సంతోషపెట్టి, తనూ సంతోషించాడు.

మరునాడు తనని సన్మానించిన, పదిమంది చెంచాలతోనూ, వాహ్యాళికి వెడుతున్నప్పుడు, ఒక ముసలి జీబ్రా అన్నది – '' ఇక్కడ 'తెమీనచా' జాతివాళ్ల ఆగడం ఎక్కువయింది. మమ్మల్ని 'ఏబ్రాసి' జీబ్రాలు అంటున్నారు!'' అన్నాడు.

అదివిని కొత్త నాయకుడు విరగబడి నవ్వాడు. నవ్వటం అయిన తర్వాత విరగబడటం ఆపేసి – ''వాళ్లు మిమ్మల్ని 'ఏబ్రాసి' జీబ్రాలు అంటే మీరు 'ఏబ్రాసి' జీబ్రాలు అయిపోతారా – మీరు ఏబ్రాసులూ కాదు, గీబ్రాసులూ కాదు. 'నమీతెచా' జాతికి చెందిన జీబ్రాసులు. 'తెమీనచా' జాతి వాళ్లకన్నా, మన 'నమీతెచా' జాతి వాళ్లం అధికులం. తెలివిగలవాళ్లం. మనకు వాళ్లు సాటికారు. మన రెండు జాతులకు చెందని జీబ్రాలున్నాయే, అవీ 'ఏబ్రాసి' జీబ్రాలు'' అన్నాడు.

అక్కడే చెవులు నిక్కబొడుచుకుని వింటున్న ఒక కుర్ర జీబ్రా అన్నది –'' గురూ జీబ్రా గారూ – అయితే మనం అందరికన్నా అగ్రజాతి వాళ్లమా?''

అందుకు అనుమానమా – అలా అనుమానం రావటమే మనజాతికి పెద్ద అవమానం --'' అన్నాడు కొత్త నాయకుడు, పెద్ద గొంతుతో నాటక ఫక్కీలో.

కుర్ర జీబ్రా బుర్ర గోక్కుంది – తలవంచి, కుడి ప్రక్క ముందు కాలుతో. గోక్కోటం అయాక, కాలు క్రింద పెట్టి – మళ్లీ అన్నది –'' మరి మనం నమీతెచా జాతికి చెందిన జీబ్రాలం అన్నారు కదా. 'నమీతెచా' అంటే ఏమిటో శెలవిస్తారా?''

కొత్తనాయకుడు ఈ సారి, అవసరం కాకపోయినా, వికటాట్టహాసం చేశాడు. చేసిన తర్వాత ఒకక్షణం గుండెల నిండా బోలెడు గాలి పీల్చుకుని, బయటకు వదిలి చుట్టూ చూశాడు. అక్కడ చాల చెట్లు ఉన్నాయి.

''ష్! నెమ్మదిగా మాట్లాడండి – చెట్లకు చెవులుంటాయి.'' అని కుర్ర జీబ్రా చెవిలో చెప్పాడు, 'నమీతెచా' అంటే ఏమిటో.

వినగానే చెవులు నిక్కబొడుచుకుని, చెంగున ఎగిరి గంతేసింది కుర్ర జీబ్రా.

ముసలి జీబ్రా కోపంగా అన్నది –''అలా గంతులు వేయటం మాని, నిటారుగా నుంచుని చెప్పు – నువ్వెప్పుడూ యింతే – క్రమశిక్షణ బొత్తిగా లేదు!''

కుర్ర జీబ్రా గంతులు వేయటంమాని, నిటారుగా నుంచుని క్రమశిక్షణతో అన్నది,

'' – నమీతెచా అంటే .......''

''పెద్దగా చెప్పకు – చెట్లలకు చెవులుంటాయి'' అరిచాడు కొత్త నాయకుడు.

కుర్ర జీబ్రా అక్కడ వున్న అందరి చెవులలోనూ, 'నమీతెచా' అంటే అర్థం ఏమిటో చెప్పింది.

ఆరోజునించీ కొత్త అడవిలో 'తెమీనచా' జాతివారు, 'నమీతెచా' జాతివారు వేరువేరుగా పండుగలు జరుపుకోవటం, సమయం దొరికి నప్పుడల్లా ఒకళ్ల నొకళ్లు తిట్టుకోవటం చేయసాగారు. జీబ్రాలు అంటే చారల గాడిదలు కనుక, అప్పుడప్పుడు వెనకకాళ్ల దగ్గర, ఇతరజాతి వాళ్లు అజాగ్రత్తగా వుంటే, కాళ్లు ఝాడించడం కూడా చేయసాగారు.

అలా కొత్త అడవిలోకూడా, పాత అలవాట్లు పోకుండా, పురిటివాసన అలానే నిలచిపోయింది.

అయినా, 'తెమీనచా', 'నమీతెచా' జాతులలోనే, చాల మంది ఈ విభజనను సమర్థించకుండా, మిగతా జీబ్రాలతో కలసి మెలసి తిరగసాగారు. ముఖ్యంగా యువకరక్తం, ఈ 'పెద్ద' వాళ్ల పురాతన భావాలను అసహ్యించుకుని, జీబ్రాలను వదిలివేసి, మిగతా జంతువులతో కలసి తిరగసాగారు.

* * *

ఈ కథంతా చూస్తూ, చెట్టు మీద గంతులేస్తున్న కోతులు రెండూ ఆశ్చర్యపోయాయి.

ఎర్ర కోతి అన్నది –'' నాకు జీబ్రాలు అన్నీ ఒకటిగానే కనపడుతున్నాయి. ఏమీ తేడా తెలియటంలేదు. ఒకే రంగు ఒకే పద్ధతి. నాలుగే కాళ్లు, రెండే చెవులు, రెండే కళ్లు, ఒకే తోక. అయినా వేరు వేరు అనే భావనతో, వేరుపడతారేమిటి?''

నల్లకోతి నవ్వింది – '' అవును – నీ జీవితంలో మొదట సారిగా నిజం చెప్పావ్!''

''అయినా నాకర్థంకాని దొకటున్నది. వాళ్లు 'తెమీనచా' జాతి, 'నమీతెచా' జాతి అంటారేమిటి? వాటి కర్థం ఏమిటి?''

నల్లకోతి ఈ సారి ఇంకా పెద్దగా నవ్వింది – ''అది గాడిదల భాషలే. 'తెమీనచా' అంటే తెలుపుమీద నలుపుచారల గాడిద అని. 'నమీతెచా' అంటే నలుపు మీద తెలుపుచారల గాడిద అని.''

ఎర్రకోతి బుర్ర గోక్కుందా మనుకుంటే, పేలు అడ్డం వచ్చాయి. పేలను చేత్తో దులిపేసి, బుర్ర గోక్కోకుండా అన్నది –'' తెలుపుమీద నలుపో, నలుప మీద తెలుపో నాకు తెలీదు. నాకు మాత్రం తెలుపు, నలుపు చారలు ప్రక్క ప్రక్కనే కనపడుతున్నాయి. నా వుద్దేశ్యంలో అన్నీ ఒక్కటే – మరి వాళ్లకా విషయం ఎందుకు అర్థం కాదు?''

నల్లకోతి అన్నది – ''ష్ ! నెమ్మదిగా మాట్లాడు. ఆ జీబ్రాలకు చెవులున్నాయి. నువ్వు చెప్పింది విన్నాయంటే, యింకో మూడోజాతి మొదలవుతుంది – అసలే గాడిదలు!''

ఎర్రకోతి ఎడం చేత్తో నోరు మూసుకుంది. ---------------------

Vanguri Foundation of America,Inc

—

Two Telugu Books are published and released at the 11th TANA Conference held in Los Angeles on July 4 and 5, 1997.

1. "America Telugu Kathanika" Vol 4
Edited by Pemmaraju Venugopala Rao, this collection includes original stories by writers in North America, submitted to the 1997 Short Sory Competition.

2. " Kinchit Bhoge Bhavishyathi"
A collection of stories by Dr. Vemuri Venkateswara Rao, Pleasonton, CA,

Copies can be obtained from Dr. Raju Vanguri, President, Vanguri Foundation at P.O.Box 1948, Stafford,TX 77497

Second Prize winner in the 1997 Telugu Short Story Competition conducted by Vanguri Foundation of America, Inc.

# ఓరి భగవంతుడా! యిప్పుడేం దారి?

ఎస్. నారాయణస్వామి

మనన్నందరూ చాలా బుద్ధిమంతుడు అంటూ వుంటారు. అందులో ఆవగింజంతన్నా అబద్ధం లేదు. అమ్మ చెప్పిన మాట వింటూ, బుద్ధిగా చదువుకుంటున్నావా, టెన్తులో స్కూలు ఫస్టొచ్చి యిప్పుడింటర్లో పెద్ద కాలేజీలో కూడా ఫస్టు మార్కులు తెచ్చుకుంటున్నావా, కొంత మంది మాక్లాస్మేటు వెధవల్లా సెంటర్లో నిలబడి దారేపోయే అమ్మాయిలకి బీటుకొట్టడం, వెకిలి వేషాలు వెయ్యడం చెయ్యం కదా. మాస్టర్లన్నా పెద్దవాళ్ళన్నా గౌరవంగా భక్తిగా వుంటాం. అందుకే అందరూ మన్ని బుద్ధిమంతుడనటం. ఇంత బుద్ధిమంతుణ్ణి మన్ని పట్టుకుని అమ్మమ్మ అంత మాటంటుందా? అసలు జరిగిందేమిటంటే ......

మా యింటో సన్నజాజితీగ విపరీతంగా పెరిగిపోతుంటే దాన్ని పందిరిగా వేశాం, గోడనానుకునే. దట్టంగా అల్లుకుని, అష్టపదుల్లో వర్ణించిన పొదరిల్లల్లే వుంటుంది ముచ్చటగా. మనం అరుగుమీద కూర్చుని చదువుకుంటుంటే సరోజ వచ్చి లెక్క చెప్పమనడిగింది. అరుగప్పటికే చుర్రుమంటోంది గదాని, పందిట్లోకెళ్ళి యిద్దరం లెక్కలు చూస్తున్నాం. ఉదాహరణ చేసి చూపించి, తరవాతి లెక్క తనని చెయ్యమని, తను తప్పుచేస్తుంటే కొంచం తనవేపుగా వొరిగి, ఎలా చెయ్యాలో చూపిస్తున్నామా? ఇంతలో అమ్మమ్మ పూజకి పూలు కోసుకోడానికి వచ్చింది. రోజూ ఆవిడ దేవుడి పేరిట సహం పందిరి వొలిచెయ్యడం మామూలే, అది పట్టించుకోకుండా మా గొడవలో మేవున్నాం. ఆ లెక్కలు ముగించి యింటో కెళ్ళడంతోటే వుప్పెన విరుచుకు పడింది. ఒక్క క్షణం యేవయిందో అర్థంగాలా. చూస్తే దేవుడితో కలిపి అమ్మ మనకి సహస్రనామం చదివేస్తోంది.

"విశ్వం విష్ణుర్వషట్కారో .... అదేం చనువురా, భూతభవ్య .... వయసొచ్చిన పిల్లతో, భవత్ప్రభుః .... అలా బుజాలు రాసుకుంటూ పందిట్లో, భూతకృద్భూభృత ... పట్టపగలు, హవ్వ యెవరన్నా చూస్తే ... భూతాత్మా భూత భావనః ...." ఈవిడ యీ భూతాల స్తోత్రం చప్పున ఆపకపోతే, యిది కాస్తా అమ్మ చెవిన పడిందంటే, కొంపలు కూల్తాయి. మనకి సరోజకి మధ్య ఏదో వుందనుకోగలదు.

....వుందా లేదా అంటే వుండదు మరి? సరోజేవన్నా పరాయి పిల్లా? మా పక్కింటి వాళ్ళమ్మాయే గదా! ఇంతప్పణ్ణించి కలిసి పెరిగాం. చిన్నప్పుడైతే సరోజా వాళ్ళమ్మగారు ఆట పట్టిచ్చేవారు, "మా సరోజని పెళ్ళి చేసుకుంటావుటోయ్" అని. ఆటపట్టించటం మేవిట్లెండి, మనకి సరదాయే సరోజని చూస్తే. అంతెందుకు, అమ్మే అంటుంది సరోజని చూసి, "ముత్యంలాంటి పిల్ల, చిదిమి దీపం పెట్టుకోవచ్చు" అని. పెళ్ళి చేసుకున్నా చేసుకోవచ్చు. కానీ మన ఆదర్శాలో. ముందు ఐఐటీలో చేరాలి. అమెరికా వెళ్ళాలి. పెద్ద వుద్యోగంచెయ్యాలి, అప్పుడూ పెళ్ళి. ఈ లోపల సరోజకూడా బాగా (అంటే మనకి తగినట్టు) చదూకోవద్దూ. చిన్నప్పటి విషయం యేవైనా యీమధ్య సరోజతో చనువుగా తిరగడం అసిధారా వ్రతంగానే వుంది. అబ్బ ఎంత అందంగా వుటుంది! పచ్చటి వొళ్ళు, తీర్చి దిద్దిన మొహం, చేపల్లాంటి కళ్ళు, ముఖ్యంగా ఆ కళ్ళల్లో తొణికిస లాడుతూ రెచ్చగొట్టే చిలిపితనం ... ఓహ్! .. ఒక్కసారి యెవరూ లేకుండా చూసి ఆ తేనెలూరే పెదాలమీద ... ఛ ఛ యేవిటది, మనవేనా యిలా ఆలోచిస్తున్నది? మన సంస్కారం, మంచితనం, అంతకన్నా ముఖ్యంగా నలుగురికి మన మీదున్న సదభిప్రాయం ... మంటగలిసి పోవూ యిలాటి పోకిరి పన్లు చేస్తే.

కాలేజీ పాఠాల్లోపడి పొద్దుటి గొడవ కొంచెం మరిచిపోయినా, సాయంత్రం యింటికొచ్చేప్పుడు మళ్ళీ కొంచెం వొణుకు పట్టుకుంది, అమ్మమ్మ మన సంగతి అమ్మతో అనేసిందేవోనని. అలా జరిగితే యెంత అవమానం? "ఓరి భగవంతుడా, యెట్లాగైనా యీ ఒక్కసారి అమ్మకి తెలీకుండా కాపాడు, ఇంకెప్పుడూ సరోజతో అతిచనువుగా వుండను" అని ఒట్టు గూడా వెసుకున్నాం గదా. వంటగది వేపు నుంచి అమ్మ గొంతు గట్టిగా వినిపిస్తోంది. ఎవరిమీదో చాలా కోపంగా వున్నట్టుంది. చచ్చాం!

".... యెట్లా చావటం? ఈ జాతినే అస్సలు నమ్మటానికి లేకుండా వుంది. నాలుగు పూటలు సరిగా వస్తే, ఒక నాగా. మళ్ళీ పండగలకి చీరలు, రోజూ కాఫీలు అన్నీ కావాలి. ఆఫీసు పనితో తల్నెప్పి, వెధవ బస్సుల్లో వొళ్ళు హూనవై వొస్తే యీ అంట్లొకటిప్పుడు. దొంగముండన్రానీ చెప్తారేపు ...."

ఓ, ఇదంతా చుక్క పన్లోకి రాని ఫలితవన్నమాట. హమ్మయ్య, బతికాం, మన గొడవేమి బయటికి రాలేదు. చప్పున అమ్మని శాంతింప చెయ్యాలి. గబగబా కాళ్ళూ చేతులూ కడుక్కుని, అమ్మ గిన్నెలు తోమితే కడిగేసి, వాటిని వంటింటో సర్ది, అమ్మ వసారా కడిగే లోపల మనవే టీ తయారు చేసి పట్టుకొచ్చేస్తే.

"మా నాయనే, నా బంగారు తండ్రి ...." అమ్మ టీ గ్లాసందుకుంది. ఇవ్వాల్టికి గండం గడిచినట్టే. రేపు చుక్కకి మాత్రం బాండుపడ్డం తప్పేటట్టు లేదు, పాపం.

* * * * *

"అత్తా, ఓ గ్లాసుడు పాలుంటే తీసుకు రమ్మంది మా అమ్మ."

"రావే సరోజా, పొద్దున్నే యేవిటే విశేషం?"

"అనుకోకుండా పొద్దున్నే చుట్టాలొచ్చారత్తా. వాళ్ళకి కాఫీలూ అవీ చూసేప్పటికి, రాత్రికి తోడు పెట్టేందుకు పాలు తక్కువయ్యాయి. మధ్యాన్నం యింకో పేకెట్టు ఎక్కువ తీసుకుని, తిరిగిచ్చేస్తానంది మా అమ్మ."

"సర్లేవే, ఒక్క గ్లాసుపాలకేం భాగ్యం గాని ..."

...ఈ ఆడాళ్ళు కబుర్లందుకున్నారంటే లోకం మరిచి పోయారన్నమాటే. సరోజ తెల్లారి లేస్తూనే ఇలా వచ్చేసి నట్టుంది పాలకోసం. జుట్టూ, బట్టలూ యింకా ఈప్పుడే నిద్రలేచిన అస్తవ్యస్తంలోనే వున్నై,

అలాక్కూడా యెంతో అందంగా వుంది, అదేదో అన్నమాచార్ల పాటలేదూ, తెల్లారి పడగ్గదిలోంచి బయటకొస్తున్న నాయికని వర్ణిస్తూ - అచ్చం, అలాగే. ఏమైనా అన్నమాచార్లు మాహారసికుళ్ళే.

... ఈ ఆలోచనల్తో బుర్రా,వొళ్ళూ కూడా వేడెక్కి కొంచెం పిచ్చెక్కేట్టుగా వుంది. అసలీ తప్పంతా అమ్మమ్మది. సరోజ మన్తో యెంత చనువుగా వున్నా, యిటువంటి పోకిరీ ఆలోచన్లని దగ్గరికి రానివ్వకుండా, బుద్ధిగా వుంటున్నాం గదా! అనవసరంగా రెచ్చగొట్టి వొదిలి పెట్టింది నిన్నటి భాగోతంతో.

... తనమీద మనకిలాంటి ఆలోచన్లున్నయ్యని తెలిస్తే సరోజ యేవనుకుంటుందో! అమ్మో, ఛస్తే తెలీనివ్వకూడదు.

''ఒరే నాన్నా, అది యీపూటన్నా వస్తుందో లేదో. వీళ్ళేదో వుద్ధరిస్తారని కూచుంటే మనకోట మట్టే. పంపులొచ్చే టైమైంది, కాస్త మంచినీళ్ళన్నా పట్టే యేర్పాటు చూడు.''

...నీళ్ళన్తగలెయ్య, మాంచి రసవత్తరమైన సిచ్యుయేషన్లో పానకంలో పుడకల్లా వచ్చి తగలడతై. మనం హాయిగా కాఫీ చప్పరిస్తూ, లొట్టలేసుకుంటూ కూర్చోక, యీ వెధవ నీళ్ళబిందెలు మొయ్యాలి కాబోలు, ఖర్మ.

''చుక్కింకా రాలేదా, అత్తా?''

''నిన్న సాయంత్రమూ యెగొట్టిందిగా! దాన్ని నమ్ముకుంటే నాబతుకు తెల్లారి నట్టే. చచ్చి యే లోకానున్నాడో, మహానుభావుడు, నిజం చెప్పాడు - ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా''

''అంతేనత్తా! వాళ్ళ జాతే అంత. మనవేదో జాలిపడి పండగలకి వాటికీ అదనీ యిదనీ యివ్వటం - కాస్త అలుసిస్తే నెత్తిన చెయ్యి పెడతారు. మా అమ్మకూడా మా పనిమనిషితో చాలా అవస్థ పడుతోంది.''

''కాదు మరి, .... అదిగో దయచేశారూ రాణీగారు. ఏమ్మా! పన్లన్నీ చక్కగా చేసుకుంటున్నామో లేదో యిన్స్పెక్షను చెయ్యడాని కొచ్చావా?''

... చుక్కి వచ్చి నట్టుంది. అమ్మయ్య, యీ వెధవ బిందెలు మోసే పని తప్పింది. సరోజ వెళ్ళిపోయిందల్లే వుందే. ఛ, మంచి చాన్సు మిస్సయిపోయాం, యీ నీళ్ళ మూలంగా. ఏం చేస్తాం, యివ్వాల్టికి ప్రాప్తం యింతే. ఇవ్వాళ లాబుంది, కెమిస్ట్రీ రికార్డు రాయాలి. ఆ కెమిస్ట్రీ మేస్టరు అసలే చండ ప్రచండుడు - పోయినవారం, పదికి అయిదే వేశాడు. వాడి దగ్గర ట్యూషన్ చదవట్లేదని కోపం మనమీద. ఈ వారం బాగా జాగర్తగా రాయాలి, అప్పుడు పదికి పదెందు కెయ్యడో చూద్దాం. ఇదిగో యీ వసారాలో కూచ్చుని ....

''నిన్న సాయంత్రం రాలేదేవే?''

''... ... ...''

''ఏవే, నిన్నే! చెవుడా? నిన్న సాయంత్రం పన్లోకి రాకుండా యెక్కడ వూరేగావ్?''

.... ఏవుంది, యే సినిమాకో తగలడుంటుంది. మరి అంత కష్టపడి గిన్నెలు కడిగింది మనం కాదేవిటి. అరె, అదేవిటి? ఆ ముసి ముసి నవ్వులేవిటి, దీని సిగ్గు చివడ! హమ్మ, యెట్లాగో గొంతు పెగిలింది.

''నిన్న మా మావొచ్చాడమ్మగారూ.''

''మీ మావొస్తే? నువ్వు పన్లోకి రావడానికేవైందే?''

... అదీ ప్రశ్న. అరె, మాట్లాడదేం?

''నిన్న నా మనువు మాట సెప్పడానికి కొచ్చాడండి. అందుకనే మాయమ్మ నన్నింటికాడే వుంచేసింది.''

... సరిపొయె. ఇహ పెళ్ళి మాట చెవిన పడగానే అమ్మ మామూలు మనిషి కాదు.

అయినా చుక్కి కప్పుడే పెళ్ళా? దానికి మహా వుంటే పదహారేళ్ళుంటాయేమో. వాళ్ళల్లో చిన్నప్పుడే చేస్తారు గావాలు పెళ్ళిళ్ళు. ఏమైనా చుక్కి కప్పుడే పెళ్ళంటే వింతగా వుంది. అది పెళ్ళి కూతురి వేషంతో నిలబడింది నా కళ్ళముందు. చుక్కికేం తక్కువ? కనుముక్కు తీరు బానే వుంటుంది. నున్నటి వొళ్ళు, నొక్కులు తిరిగిన జుట్టు బిగుతుగా దువ్విన పొట్టి జడ, కొంచెం పలచగా వుంటుంది గానీ వయసు ప్రభావమో, కాయకష్టం వల్లనో, ఎక్కు పెట్టిన విల్లులా వుంది. ముఖ్యంగా ఎప్పుడూ శుభ్రంగా వుంటుంది, ఎబ్రాసిలా కాకుండా.

... దాని ''మావ''గాడు నల్లగా తుమ్మమొద్దులాగుంటాడు. యింతింత కండలు పెంచి. వాడా చిక్కిని పెళ్ళాడేది? ఛఛ, వాడేమాత్రం దానికి తగడు. జాజి తీగలాంటి చుక్కెక్కడ, ఆ తుమ్మమొద్దుగాడెక్కడ? కాకి ముక్కుకి దొండపండే. చుక్కి మీద బోల్డు జాలేస్తోంది. పాపం, యిది ఆ మోటు వెధవతో యేం సుఖపడుతుంది. చుక్కిలాంటి పెళ్ళాన్ని యెంత సున్నితంగా చూసుకోవాలో ఆ దున్నపోతుగాడికేం తెలుస్తుంది? అసలు తప్పంతా వాళ్ళమ్మది. బయటి వాళ్ళకివ్వాలంటే కట్నవడుగుతారని, తన తుమ్మమొద్దు తమ్ముడికి చుక్కిని కట్టబెట్టి, దాని గొంతు కోస్తోంది. ఆ, బయట వాళ్ళయితే మాత్రం యింతకన్న నాజూగ్గా చచ్చారా? వాళ్ళల్లో మగవాళ్ళు అలాగే వుంటారందరూ. ఏమైనా మరీ వాణ్ణి కాకుండా కొంచవన్నా నాజూగ్గా వుండే వాణ్ణి చేసుకుంటే బావుణ్ను. కాన్లే, చుక్కిని చెసుకోగానే అయిందేవిటి పండగ, వాతు దాన్ని సరిగ్గా చూడకపోతే వాడి ముక్కు విరగ్గొట్టెయ్యనూ!

...ఓ మైగాడ్, ఏవిటా చప్పుడు?

''అయ్యొయ్యో, బంగారంలాంటి వెండిగ్లాసు. చూస్తూచూస్తూ ఎట్లా పడేశావే, నిద్ర మొహందానా! పెళ్ళిమాట టొచ్చేటప్పటికి అంత వొళ్ళు మరిచిపోయావే? చూడు ఎంత సొట్టపడిపోయిందో, బుజ్జిముండ ...''

....అసలు పెళ్ళి సంగతి దేవుడెరుగు, ఇవ్వాళ అమ్మ చేతిలో అయిపోతుంది, దీనికి పెళ్ళి. అమ్మకి ఫేవరెట్ గ్లాసది.

"... నీ బద్ధకం బండలుగాను, అన్యాయంగా సొట్టపడేశావు గదే. ఇప్పుడా సొట్ట తియ్యటం నీ తరమా, నీ యబ్బ తరమా? ... "

... పాపం, చుక్కి తలా బట్టలూ పూర్తిగా తడిసి పోయాయి. అంతే, అమ్మకి కోపమొస్తే యిహ వొళ్ళు తెలీదు. పెద్ద బిందెలో నీళ్ళన్నీ దానిమీద వొంపేసి నట్టుంది. చుక్కి వొణికి పోతోంది, చలేస్తోందేమో. ఎంత కష్టం దానికి ఓపక్క తుమ్మమొద్దుగాడితో పెళ్ళి సంగతి అలా వుండగా, యిప్పుడు నిష్కారణంగా అమ్మ కోపానికి గురైంది. కట్టుకున్న బట్టలన్నీ పూర్తిగా తడిసి వొంటికి అంటుకుపోయాయి. ఆ పల్చటి జాకెట్టూ, వోణీ పూర్తిగా ట్రాన్స్పరెంటే.

... ఇందాక పెళ్ళి కూతురి వేషంలో కనపడ్డ దానికంటే మరింత అందంగా వుంది, యిప్పుడు కళ్ళెదటే. ఛ, అదేం పోలిక, నా మొహం, అపర ఋష్యశృంగుణ్ణయిన నాకే మతి పోతుంటే దాన్ని చూసి. నా ఖర్మ కాలి, అమ్మకానీ నేను దానికేసి ఇలా చూడ్డం గమనించలేదు కదా! అబ్బే, అమ్మ యింకా గ్లాసు సొట్టపడ్డ దుఃఖంలోనే వుంది. ఇక్కడనుంచి మనం తప్పుకోటం మంచిది. అయ్యో, చుక్కని అలా వొదిలి వెళ్ళిపోడానికి మనసొప్పటం లేదే. ఎలాగన్నా దాన్ని రక్షించాలి. ఈ తడిసిన బట్టల్లో అది యింటికెలా వెళ్తుంది? కనీసం బట్టలారేదాకానన్నా యిక్కడే వుండమనాలి. అమ్మలాగే తనమీద కోపంగా వున్నామనుకుంటుందేమో మన గురించి. మనకేమీ కోపం లేదనీ, దానిమీద ఆపేక్షతో అందర్నీ యెదిరించి, చివరికి తుమ్మమొద్దుగాడి బారినుంచి కూడా దాన్ని మనం రక్షించేందుకు సిద్ధంగా వున్నామనీ దానికెలా తెలుస్తుంది?

• • • •

"అమ్మమ్మో, అమ్మమ్మో ... తలుపు ..."

"మీరా బాబూ? యేటిప్పుడే వొచ్చేసారా కాలేజీ?"

"ఆ నువ్వేం చేస్తున్నావ్? అమ్మమ్మేది?"

"నేనేటి సేత్తా, యిల్లూడుత్తన్నా. పెద్దమ్మగోరు సరోజమ్మ గారింటికెల్లారు."

"సరే, నువ్వు పన్చూసుకో. నేనిక్కడ కూచుని చదువుకుంటా."

...ఓసి దీని వయ్యారం బంగారం గాను, యిల్లూడవడంలో యింత వయ్యారముందని యెప్పుడూ గమనించలేదే! ఈ వయ్యారం వూడవడంలో వుందా, చుక్కిలోనా? అసలు చుక్కి చక్కదనం యివ్వాళ పొద్దున్నేగదా మనకంటు పడింది. మహాకవి తలార బెట్టుకుంటున్న దాన్ని వర్ణించాడుగానీ, యీ భంగిమలో చుక్కిని గనక చూస్తేనా, యిల్లూడవడం మీద బ్రహ్మాండమైన పద్యం రాయకపోయాడా. మనకే కవిత్వ మొచ్చుంటే మనమే రాసేసుందుం.

"కాళ్ళు కొంచుం తియ్యండి బాబూ, వూడవాల."

....వొంగి కుర్చీకింద వూడుస్తున్న చుక్కి ...బిగుతైన వీపూ .. బుజాల్నీ వొరుసుకుపోతున్న జాకెట్టూ ... చెయ్యి చాస్తే అందే దూరంలో .. యింట్లో మేవిద్దరమే. ఇదే చాన్సు ... దానికి చెప్పెయ్యాలి, యే కష్టమొచ్చినా మనమున్నామని. లోకమంతా దాన్ని యేకాకిని చేసి. తుమ్మమొద్దుగాళ్ళకి కట్టబెడుతుంటే, మనం కవచంలా రక్షిస్తామని .... అప్పుడుగానీ తెలీదు దానికి మన సంగతేంటో.

"చుక్కి!"

"ఏటి బాబూ?"

"ఇటు చూడు"

....ఆ కళ్ళల్లో యెంత అమాయకత్వం! ముగ్ధ సౌందర్యం ... అనాఘ్రాతం పుష్పం కిశలయ మలూనం కరరుహై ...."

"ఏటి బాబు అట్టా సూత్తన్నారు?"

....ప్రేమే, నీ మీద ప్రేమ. నేనున్నా నీకు. నీ అండగా ... నేనుండగా... నీవొంటిమీద యీగ కూడా వాల్నివ్వను....అహా, యెంత నున్నగా వున్నై నీ జబ్బలు ... నుసి మెత్తగా .... అతి మత్తుగా ... కళ్ళు చీకట్లు కమ్ముతున్నై. ఆ చీకట్లోంచి .. చుక్కి గొంతులా వుందే?

"పనోళ్ళంటే అంత సులకనగా వుందా? మీరింకా చానా మంచోళ్ళనుకుంటున్నా. ఇట్లాంటి బుద్ధులున్నయ్యని తెలుసుంటే ..."

...డేమిట్.. మనమేం చేద్దామనుకున్నాం, యేం జరిగింది? పనిపిల్ల అనికూడా పట్టించుకోకుండా దానిమీద ప్రేమతో యెంత త్యాగానికి సిద్ధపడ్డాం! దానమ్మకూడా దానిమీద కక్షగట్టిన టైములో మనంగదా దానికి తోడుండేందుకు తయారైంది. అట్టాంటి మన్ని, దెబ్బ కొడుతుందా!

...మన పిచ్చిగానీ, ఆ లోక్లాసు దాన్తో మనకేంటి రొమాన్సు. ఛ ఛ యెంత పొరపాటైపోయింది, మన వుద్దేశం విప్పి చెప్పె లోపలే వుడాయించేసిందే. ఖర్మ, పోయి యిది కాస్త యెవర్తోనన్నా చెప్పేస్తుందేమో! రేపు వాళమ్మ మా యింటిమీదకి యుద్ధానికొస్తే ... మనం దాని వొంటిమీద చెయ్యేశామని బయట తెలిస్తే , నలుగుర్లోనూ తలెత్తుకోగలమా? ఇన్నాళ్ళూ మనల్ని బుద్ధిమంతుడనుకుంటున్న వాళ్ళంతా యేమనుకుంటారు?

... సరోజకి తెలిస్తే ... మళ్ళా మన మొహం చూస్తుందా?

...ఆ లేకి ముండ మాత్రం, జబ్బ పట్టుకుంది మనమే గాని, యెవరన్నా పరాయివాడా? ఈ మాత్రం దానికి యింత గోల చెయ్యాలా, అదేదో మహా పతివ్రతైనట్టు? అసలీ అలగా జనం బుద్ధే అది.

...చచ్చాం! ఇది పోయి వాళ్ళ తుమ్మమొద్దు గాడితో చెప్తుందేమో? కాలేజికెళ్ళే దార్లో ఆ మోటు వెధవ దారికాసి మనమీదకొస్తే ... ఓరి భగవంతుడా, యిప్పుడేందారి?

First Prize Winner in 1997 Telugu Poetry Competition conducted by Vanguri Foundation of America,Inc.

## ఓం భూః

కె.వి.ఎస్. రామారావు

అనంత విశ్వాంతరాళపు అంధకారసాగరాన
సినీవాలిలో చంద్రరేఖలాటి
అత్యల్ప సామాన్య తారాకూటపేటి

ఆ ఉడుగణపు అంతర్గత తీరాల మారుమూల కోనల్లో
మినుకుమనే ఒకానొక ఒంటరి నక్షత్రబిందువు

ఆ తేజోమండలపు గురుత్వాకర్షణ వలయాల్లో
అహర్నిశలు పరిభ్రమిస్తున్నదొక గ్రహరాశి

ఆ గ్రహ సమూహంలోనిది - అతి సాధారణమైనది
తారానివహపు అధికార పరంపరలో
నిమ్నతమ శ్రేణిలో  వున్నది
ఆకాశ సింధువులో కేవలం ఒక అల్ప బిందువు
పేరు పృథివి; జన్మతార రవి

ఆ జన్మాంత నిరంతర భ్రమణ గమనంలో
పునః పునః ప్రవర్తిత ఏకాంత వర్తులంలో
భయానక నీరవ నిశ్శబ్ద రోదసిని రోసి
అనుక్షణం నిత్యనూతన గీతాల్ని వినే కౌతుకంతో
తరుణారుణారంభాన ఒక క్షణాన అది
చిలిపి ఆటకు శ్రీకారం చుట్టింది
పర్యవసానం తెలియని ప్రయోగం అది
అంతంలేని ఆరంభం అని ఎరుగనిది

తత్ఫలితంగా తన తనూకేళీతలం మీద
అగణిత బహుగుణిత రీతుల్లో
అతులత సమంచిత శబ్దసంచయంతో
అనేకానేక జీవజాలాలు ఆకృతి దాల్చాయి

నిరంతర కాల ప్రవాహ పాతంలో బుద్బుదాల్లా
అర్బుదాల సంఖ్యల్లో అవతరించాయి నశించాయి

ఇదొక నిత్య వినూతన క్రీడ
శత సహస్ర శక్తుల సంకీర్ణ సంఘర్షణల హేల

అనాది నాదాను సంధానం కోసం
అనంతకల్పితంగా ధరిత్రి చేసే
అనుక్షణ స్వయంహరణ కృత్యం
నిరంతర జీవపరిణామ నృత్యం

కాయం ఓంకార నాదమై
ఆ శబ్దం విశ్వ వీధుల్లో ప్రతిధ్వనించే దాకా
సమస్త సృష్టి నాద బ్రహ్మమై సంస్పందించే దాకా
సాగిపోతుంది యీ సవనం
మహాద్భుత శబ్దార్ణవ మథనం.

Second Prize winner in the 1997 Telugu Poetry Competition conducted by Vanguri Foundation of America, Inc.

## చతుర్ముఖుడు

వరిగొండ సుబ్బారావు

ఇక్కడ:
సిగ్మా, పీటాల చిందర వందరలు,
చిత్తు కాగితాల దొంతరలు,
కీబోర్డు చప్పుళ్లలో చిల్లులు పడ్డ చెవులు,
కంప్యూటర్ల వెలుగు చూడలేక మూసిన కళ్ళు,
లైబ్రరీ కిటికీల కటకటాలు,
పుస్తకాల బీరువాల బందిఖానాలు
బల్లలు, కుర్చీలు, వాటికి కొట్టిన మేకులు
నీ అప్రయోజకత్వాన్ని వేలెత్తి చూపిస్తాయి.

గంటల చప్పుడు నీ జీవిత గమనం నిర్దేశిస్తుంది
పుస్తకాల పుటల్లోంచి చదువు వెక్కిరిస్తుంది
నల్లబల్లలు నిర్దాక్షిణ్యంగా నవ్వుతుంటాయి
మనసులేనిచోట మనుగడ కష్టమని గుర్తు చేస్తాయి.

ఐ-కార్డులు, ఐదు గ్రేడ్లు,
ఎకడమిక్ ప్రొబేషంలు, ఎలెక్షన్లు,
మధ్యన జీవితం నలిగిపోతుంది.
కేలండరు తేదీలు నిరంకుశంగా
నీ చేత పరుగులు తీయిస్తాయి.
కాగితాల మీద అక్షరాల కరాళ నృత్యం
నీ అజ్ఞానాన్ని గుర్తు చేస్తుంది.

ఒత్తిడులకు లొంగి అలసిన శరీరం
రేపటి సుఖాల కోసం కలలు గంటుంది.
సెలవొచ్చిన సంతోషానికి
ముగిసాక కనిపించే అదే జీవితం
ముగింపు పెడుతుంది.

డిగ్రీల పరుగు పందెంలో
ఉద్యోగం ధనం ఆశయమైతే
సృజనాత్మకతకి చోటెక్కడ?
చదువుకు న్యాయం ఎక్కడ?
ఆలోచనలేని ఆచరణలతో,
ఆచరణలేని ఆలోచనలతో,
ఎంతనేర్చినా శూన్యభావమే!
తెలిసి చెప్పనివారు కొందరు.
తెలియకనే చెప్పేవారు కొందరు.
ఇద్దరి వలనా మనక్షోభే.
శక్తిలేని గురువులు, శ్రద్ధలేని శిష్యులు
ఇరువురి మధ్య అగాధం
ఒకరి లోతులు ఒకరికి అగోచరం!

ఐనా కాలం గడిచిపోతుంది
చదువు ముగిసి పోతుంది
విజ్ఞాని వని లోకం కీర్తిస్తుంది
నాలోని శూన్యత్వం నాలో భయం గొల్పుతుంది!

అక్కడ:

నిస్సహాయ జీవితానికి నిరాశే కవచం
ఆశాజీవికి అపజయం అశనిపాతం
ప్రయత్నం మానవ నిరాశామయ జీవితం
నాకు ఇల్లు నేర్పిన సత్యం.

ఆధారంలేనివాడు ఆకాశాన్ని ఆశించలేడు
ఆశ్రమం దొరికిన వాడు దాన్ని పదిలం చేసుకుంటాడు
నా వారంతా పోరాడి అలసిపోయారు
జీవితపు చేదు నిజాలతో రాజీ పడ్డారు
నేనేమౌతానని నిరాశతో ఎదురు చూస్తున్నారు.

నేను గెలచిన నాడు నేనాధారమౌతాను
లేదా, కృంగిన భుజాలమీద
మరింత బరువౌతాను.
ఈ పోరాటానికి అంతెరుగని అసమర్థతకూ,
నాకోసం స్వేదం చిందించే నా వాళ్ళకూ
మధ్య నాహృదయం నలిగిపోతుంది.

ఎందరివల్లనో నిలబడ్డ జీవితం
అందరికి ఉపయోగపడాలనే తపన
నిరాశలో రూపుదిద్దుకున్న ఈ ఆశ
నా జీవితానికి ఊపిరి నిస్తుంది.
నా ఆరోహణానికి ఆలంబన ఔతుంది.

ఓడిన నేను,
లక్షల నిష్ప్రయోజకుల్లో ఒకడౌతాను
కోట్ల రేణువుల్లో మరొకటౌతాను
అది భరించలేక ఆ క్షణం నశిస్తాను.

నాలో నేను:

నేనో ఋషి నౌదా మనుకున్నాను
నేనో కవి నౌదా మనుకున్నాను
ఇష్టాలు ఒకటి వాంచింఛాయి
కష్టాలు మరొకటి శాసించాయి
భాషకి దూరమయ్యాను
భావాగ్నిని అణచి వేసాను
గతం గాధగా మారింది
ప్రస్తుతం అగాధమైనది.

ఆశు పద్యాలు, ఆంధ్ర కావ్యాలు
అవధానాలు, బహుమానాలు
వీడ్కోలు పల్కుతుంటే
వెనుకకు పిలువలేక
నా దారి వీడలేక
నిస్సహాయమైన స్థితి
భరించి ముందుకు పొమ్మనే బాధ్యతలు
బేలగా రోదిస్తున్న మనసు
లక్ష్మి సరస్వతుల కలహానికి
నాహృదయం రంగస్థలం
ఈ యుద్ధంలో సంధి జరిగే నాటికి
ఎన్ని రాత్రులు నిశ్శబ్దంగా విలపిస్తాయో!

కాలానికి కళ్ళెలిచ్చి కళ్ళు మూసుకున్నాను
నా ప్రమేయం లేకుండా నిర్ణయాలు జరిగిపోతాయి
పూచిన పూలు, ముసిరిన మబ్బులు
పురి విప్పిన నెమలి, పున్నమి రేయి
పండుటాకులు, ఎండిన చెట్లు
మనసుని మరపిస్తే, గాయం కదిలిస్తే
ఓ రోజలా కవితలు వర్షిస్తాను.

నాల్గవ నేను:

ఓ విధాతా! నాకు
నాల్గవ జీవితం కూడా ఇస్తే
నీకు పోటీగా మళ్ళీ సృష్టి చేస్తాను
ఈ అగాధాలు, అనిశ్చితాలు అదృశ్యం చేస్తాను.



*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- ✦ Business ✦ Executive
- ✦ Professional ✦ Personal

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- ✦ Life Insurance
- ✦ Insured Savings Plan
- ✦ Disability Income Plan
- ✦ Children's Education Plan
- ✦ Health Insurance Plan
- ✦ Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- ✦ IRA and Keogh Plans
- ✦ Pension Plan
- ✦ Profit Sharing Plan
- ✦ 401(k) Plan
- ✦ Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- ✦ Stocks, Bonds, Mutual Funds
- ✦ C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- ✦ Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

## THE EMPIRE OF MY DREAMS

The place of my dreams
is a place of solitude.
It is a land of one's own.
An eldorado housing a second nature.
Its sands have footprints of faith
which every traveller treads on.
And its history is written in
red letters.

Peers and bards there are many -
Who sing the blues in an
ubiquitous tone.
One culture and one faith -
And truth, the one GOD to follow.
Not Summer, Winter, Autumn or Spring,
One season flowering all
through the year -
Adds color to the reigning land.
Ups and downs there are none,
Sorrows shun this land.
The numbers flow in rhapsody
To make a Heaven on Earth -
A habitable shape of
the empire of my dreams.

- Bulusu Lakshman
Edison, NJ.

## కొత్తపాట (లలిత గీతం)

పల్లవి: కోకిలమ్మ పాడవే కొత్తపాట
ఎల కోయిలమ్మ నేర్పవే కొత్తమాట ||

అ.ప: మనిషి మనిషి గుండెల్లో మానవతను తట్టి లేపి||

చరణం 1. మతాలన్ని మనిషిలోన మంచిని పెంచాలని
కులాలన్ని కలిసిమెలిసి కాలం గడపాలని
సమభావమె అందరిలో వెల్లి విరియగా ||
సహ జీవన మార్గమే శాంతిని అందించునని

చరణం 2. శ్రీకృష్ణుడు ఏసుక్రీస్తు అల్లా మన వారేనని
మందిరాలు మసీదులు మానవతానిలయాలని
మంచి పెంచమన్నదే పెద్దల సందేశమని
ఆ మంచిని ఆచరించు మనిషీ మహనీయుడని||

– చెళ్ళపిళ్ళ శ్యామల
Sringavarapukota, AP

## Answers

1.Petroleum, derived from two words in Latin meaning rock and oil. 2. Black gold, because crude oil is black and valuable as gold. 3. Animals, Plants and Minerals. 4. Oil that occurs naturally in the earth. 5. Minerals. 6. Cod-liver oil, lard oil and tallow oil.. 7. Cottonseed oil, olive oil, corn oil and castor oil. 8. Hydrogen and Carbon. 9. Porous rock, rock with many holes. 10. The Middle East. 11. The ocean floor. 12. Edwin L. Drake, in 1859 near Titusville, Pennsylvania. 13. On January, 10,1901 near Beaumont, Texas. 14. Half a million barrels, Spindle Top. 15. Canada, kerosene. 16.Refinery. 17. The North Sea, off the coast of Great Britain. 18. Lubricating oil. 19. Gasoline.20. Four minutes past midnight on March, 24 1989, off the coast of Alaska, the Exxon Valdez spilled 11 million gallons of oil.


Tel:(212) 888-3900
Fax: (212) 888-4783

**SVR SECURITIES, INC.**
**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC
**(800) 469-5592**

**Vaikunta Murty**
**Gulivindala**
***President***

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVR

*Investment Choices*

*STOCKS & BONDS
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

*Accounts Insured up to $50 million*

*Clearing Agent*
***Pershing/DLJ Secutities***

***Traders and Broker Inquiries welcome!***

1296/1197

# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు (7)

## కలగూరగంప – వేదులవారి వేదనా మాధుర్యము

–డా. కల్లూరి శ్యామల, New Delhi

తెలుగు సాహిత్యంలో వేదనకి ఒక విశిష్టమైన స్థానాన్నిచ్చి అపూర్వమైన కావ్య ఖండికలను సృష్టించిన తెలుగు కవులలో వేదుల వారికొక ప్రత్యేకమైన స్థానం వుంది. రొమాంటిక్ యుగంతో సరితూగగల కవితలను ఈ శతాబ్దం మొదట్లో మన భావకవులు సృష్టించారు. ఈ సాంప్రదాయానికి చెందిన కవులే శ్రీ వేదుల, శ్రీ దేవులపల్లి, శ్రీ నాయని తదితరులు. దేశభక్తి అయితేనేమి, సౌందర్యారాధనైతేనేమి, ఏ భావాన్ని కవి గానం చేసినా వేదులవారి కవితా స్రవంతిలో వేదన అంతర్లీనంగా ప్రవహించే గౌతమి అనిపించక మానదు.

నిజ జీవితంలో వేదనని దుఃఖాన్ని మానవుడు భరించలేడు. అలమటిస్తాడు, ఆక్రోశిస్తాడు. ఈ బాధకంటే చావే నయమనుకుంటాడు. అయితే ఇదే వేదనని కవిత్వంలో ప్రకటిస్తే శోకం శ్లోకమవుతుంది. మామూలు మనిషి మహాకవి అవుతాడు. తనలో రగిలిన చిరువేదన అక్షర రూపం పొందిన మరుక్షణం కవితకి విశ్వ జనీనత వస్తుంది. అది చదివినవాళ్ళ గుండెల్ని మెలి పెడుతుంది. మనిషిలో తాను పొందిన ఏ వేదనో జాగృతమై కవి మాటలతో, కవిత్వంలోని రసానుభూతితో మమేకంగా కలిసిపోతాయి. ఆ విశ్వజనీనతని కవిత్వం ద్వారా సాధించిన కవి గౌరీశంకర శిఖరాన్నధిరోహించి కవిత్వం ద్వారా శాశ్వతత్వాన్ని పొందుతాడు. ఈ బాధకంటే చావే నయమని ఏ మృత్యువుని తాను కోరుకున్నాడో, ఆ మృత్యువు మీద పరోక్షంగా విజయాన్ని సాధించి కవిత్వంలో చిరంజీవి అవుతాడు.

వేదులవారి జీవితంలో వారు ఎదుర్కొన్న ఒడిదుడుకులైతే నేమి, సంఘం వారిపట్ల చూపిన నిరాదరణ అయితేనేమి, తననూ తన కవితలను ప్రపంచం సరిగా గుర్తించలేదన్న నిరాశ, నిస్పృహ అవ్యక్తమైన ఆవేదన బహుముఖ స్రవంతిగా మారి వారి కవిత్వ మంతటా అంతర్లీనమై ప్రవహిస్తూ చదివిన వారి అంతరాంతరాలలో కూడ వేదనని రగిలిస్తుంది. అటువంటి సంఘం పట్ల కవి చూపిన తిరస్కారము, తన వేదనకి కవి కనుగొన్న పరిష్కారము, కవి చివరకు సాధించిన అమరత్వము వివరంగా చూద్దాము.

'దీపావళినాడు' అనే కవిత వీరి కావ్యఖండికలో సుప్రసిద్ధ మైనది. ఇందులో ప్రపంచమంతటా దీపావళి సంరంభం చెలరేగుతుంటే కవి వొక్కడే క్రమ్ముకొంటున్న అమావస చీకటుల మడుమ మరణ వాయిద్యము లట్లు గుండియల్ కొట్టుకొనగ దుఃఖిస్తూ వుంటాడు. అయితే మొక్కిన కొలది కాలితో త్రొక్కు కఠిన లోకాన్ని కవి ఎల్లా బహిష్కరిస్తాడో చూడండి.

'నన్ను నిరసించువారి ఆనందమునందు
నాకు భాగమ్ము వలదొక్క నాటికైన
మ్రొక్కిన కొలంది కాలితో త్రొక్కు చున్న
ఈ కఠిన లోకమెల్ల బహిష్కృతమ్ము'

అని 'రాత్రివేళ నావలెనె పాడుకొను చిమ్మెటలారా! మీరె నాకు సఖులు', అని చిమ్మెటలని ఆహ్వానిస్తాడు.

అల్లాగే 'ఎపుడో' అనే మరో కావ్యఖండికలో 'కష్టభూయిష్ట దుఃఖాంత కథలతోడ విసిగి పోతిని పుటలు త్రిప్పిన కొలంది. కునుకు దీపమారదు, పాడి కనుల నిదుర రాదు. బరువైన యెద మనో రథము పోదు' అని ఆక్రోశిస్తారు.

అయితే ఇంత దుఃఖంలో కవిలో మానసిక స్థైర్యము, సంఘం పట్ల తిరస్కారము కనిపిస్తాయి.

'ప్రేమదాహాన యెడద తపించుకొలది
అమృత మొలికింతు స్మిత నయనాంచలముల
నన్నుగని ఈ ప్రపంచమ్ము నవ్వుకొలది
తనియ చేర్తు గొంతెత్తి గీతముల పాడి'

అంటూ గానం చేయాలనే తన తీరని తపన గూర్చి ప్రస్తావిస్తారు. 'అశాంతి' అనే కవితలో మోడైన తన యెదలోని బరువు తీర, తనబ్రతుకూపిరి తేరుకొనగ, ఒక్క కనికరపు చూపు, ఒక్క చిరునవ్వు తునుకయైన కటిక కరవయ్యె పాడు లోకాన నాకు అని ఆవేదన చెందుతూ మళ్ళీ వెంటనే

'కారు మబ్బులె కాదు, చీకటులె కాదు
క్రమ్ముకొననిమ్ము, కరడులు కట్టనిమ్ము
.........................................................
హృదయ మున్నంతవరకు, నా ప్రేమకాంక్ష
బ్రతికియున్నంతవర కేడ్చి బ్రతుకు చుందు.'

'ఏ వెలుగు నన్ను తన దరి కీడ్చుకొనునో, ఏ తలపు దారి సూపునో' అనే ఆశాభావంతో ఇంత దుఃఖ భరితమైన ఖండిక అంతమవుతుంది. గౌతమీ కోకిలగా వన్నె కెక్కిన ఈ కవి 'ఆ వ్రతము' అనే మరో ఖండికలో 'గౌతమీ నదీ పవిత్ర గర్భంలో మ్రోత వెటు చున్న యుగయుగాంతర విశ్వమహోగ్ర దుఃఖ జీవ గీతాల కావృత్తి చెప్పుకొనగ నేనే మిగిలితి' అని చెప్పి తన వేదనకొక విశ్వ జనీనతని సాధించ గలిగారు.

అయితే ఈ వేదననుంచి కవికి ఉపశాంతి లేదా? వీరి పాటలూ, పద్యాలూ అన్నీ వేదనా మయమేనా అంటే ఒక ఉత్కృష్టమైన విషయం స్పష్టమవుతుంది. భగవద్భక్తి, సౌందర్యారాధన కవికి ఊరటనీ, ఆసరానీ కల్పిస్తాయి. వారికి మానసిక శాంతి లభ్యమవుతుంది.

'విరిసె కాబోలు! జగదీశ్వరు శిఖావ
తంస కుసుమమ్ము! దిగ్దిగంతమ్ములందు
సౌరభోచ్ఛ్వాసములు వెదజల్లు చున్న
దానుకూల్యముతో శారదానిలమ్ము' అంటారు.

'నరకలోకపు చీకటి తెరలవంటి
వెన్ని నిశలేగె నాక స్వప్నమేని లేక
ఇంత సౌందర్య మింత ప్రశాంతి సౌఖ్య
మింత మాధుర్యమేల దాగె నింతవరకు'

అని నిరంతర దుఃఖంలో వేసారి పోయిన హృదయానికి ఉపశాంతి కలిగించుకుంటారు.

'నీ గీతి విశ్వమంతా గొంతెత్తి పాడు!
నీతోడ ప్రాణ లీలా తాండవమ్మాడు!
ఓ దివ్యగాయకా!
ఓ ప్రాణ నాయకా!'

అని భగవంతుణ్ణి ఈశ్వర రూపంలో స్మరిస్తూ ఒక చోట

'రవి కరోద్దీప్త హిమకరము వోలె
రమ్య పింఛమ్ము చిత్రవర్ణము లొలుక
శిరము నూపుచు మోవిపై మురళి నూని
ఏదీ మరొకమారు వాయింపుమోయి'

అని గోపికా భావంతో శ్రీకృష్ణునిగా ఒకచోట కీర్తిస్తారు. గోపాలుని వేణుగానము మంజు కుసుమామృతమ్ము లోని మధురిమమ్ము, మధుర చంద్రాతపమ్ము లోని మార్దవమ్ము కలవట. భక్తి భావంలో కవికి దొరికిన ఆసరా ఈ తన్మయ భావమే! ఈ రసాను భూతియే!

'ఆరాధన' అనే మరో ఖండికలో కవి సౌందర్యారాధన పరాకాష్ఠ నందుకుంటుంది. కవియొక్క ఊహాసుందరి వారి అంతరంగ శాంతి దేవత! ఆశా పథాంతరాళ పారిజాతమ్ము! కైశికీ జీవన తపః కల్పవల్లి అట! ఆమెని వర్ణిస్తూ,

'ఆమె జగదీశ మకుటాగ్ర సీమనుండి
యుర్విపై జారిన సుధామయూఖ రేఖ!
ఆమె మూడు లోకాల కల్యాణమునకు
అవతరించిన ఒక పవిత్రానుభావ!
ఆమె పద సన్నిధాన దివ్యస్థలాన
నాక కల్లోలినీ పదన్యాసమునకు
దరవిసతమ్మైన హరజటాభరము వోలె
నతుడనయ్యు మహా మహోన్నతి వహింతు'

వేదనని జయించటమే కాదు, కవి తన ఊహా బలంతో పరమాత్మ సన్నిధానానికి చేరుకున్న కవి కిపుడు పూర్తి శాంతి! కదిలించే కవితలనే కాదు, రసస్ఫూర్తినీ, ఉపశాంతినీ కూడ కలిగించే ఖండికలను గూడ రచించారు వేదులవారు.

వేదన, భగవద్భక్తీ, సౌందర్యారాధన కలగలిసిపోయిన మరో కావ్యఖండిక 'ఆశాగానము', వీరి పద్యాలన్నీ ఒక ఎత్తూ! ఇది ఒకటీ ఒక ఎత్తూ! వీరి కవితలకిది కలికితురాయి.! నిరాశ, నిస్పృహ కవిని ఉన్నతుణ్ణి చేశాయేగాని, నీరసుణ్ణి చేయలేదు. శిథిలమైన వీణని పాడుకొమ్మని కవికి పరమాత్ము డిస్తాడట! ఆ శిథిల వీణ మీద మధుర రాగాల నాలపించలేని ఆశక్తత కవిది – 'తీగ తెగునో, శ్రుతి తప్పునో, పలుకదో!' అంటారు. ఆ భారాన్ని భగవంతుడి మీదే పెట్టారు కవి, అయితే భగవంతుడు భక్తుడే పాడాలని నిర్దేశిస్తాడు. జీవిత వీణను సవరించి, పలికించి,పాడుకోవాల్సిన బాధ్యత మానవుడిదే కదా! అందుకే కవి ధైర్యం చేసి, వీణను పలికించటానికి ఉద్యుక్తుడవుతాడు. అయితే ఒక చిన్న సవరణ వుంది.

'ప్రేమమ్మై నీవె రచియించి కరుణించినవీ ప్రణయార్ద్ర గీతికల్ కావున నా విశుష్కిత గళమ్మున నీ కరుణ రసాంకిత శ్రీవిభవముల్ నింపి మధురింపుము, నే శ్రుతి కల్పి పాడెదన్' అని ప్రార్థిస్తారు పరమేశ్వరుణ్ణి. పరమాత్మతో కలిపి జీవుడు పాడే జీవన గీతాలు మధురగానాన్ని సృష్టిస్తాయేగాని అపశ్రుతులని పలుకవు కదా!

1900 సంవత్సరంలో భద్రాచలం దగ్గర వున్న గొల్లగూడెం అనే గ్రామంలో జన్మించారు. సుప్రసిద్ధి చెందిన 'దీపావళి'కాకుండా 'ముక్తఝరి' అనే మరో కావ్య సంకలనం కూడ ప్రచురించారు. సంస్కృత వ్యాకరణంలోనిష్ణాతులు. కావ్యాలు బాగా చదివినవారు. గుంటూరు, పెద్దాపురం, పేరూరు గ్రామాల్లో టీచరుగాను చివరిలో కావలి జవహర్ భారతి లో లెక్చరర్‌గాను చేసి రిటైర్ అయ్యారు. వారు చదివిన కావ్యాలు, వారు పెరిగిన గోదావరి సీమ, జీవితంలో ఎదుర్కొన్న అనుభవాలు భాషని భావాన్ని పదును పెట్టాయి. అనుభూతితో రాసిన కవిత్వం వేదులవారిది.

సున్నితమైన హృదయము, సునిశితమైన భావనాబలము, సుమధురమైన భాష మేళవించిపోయిన గౌతమి స్రవంతి వేదులవారి కవిత్వం! వీరి వేదన, వేదనామాధుర్యము గోదావరీ నదీమతల్లి ప్రవహించినంత కాలం, అంత చల్లగా, అతి తియ్యగా రసికుల మనస్సులను రంజింప చేస్తూ వుంటాయి.............. ✪




Notes from the Pediatric I.C.U.

a tube in your throat so you can breathe
a tube in your gut so you can feed
surrounded by lights to keep you warm
but your eyes don't react to the light.
your eyes barely open.

sometimes your arms and legs shake without control
and occasionally you grimace and miffle a cry
but mostly, you lay still.

the woman by your bedside looks over you and through you
but never at you.
her denial says that you will get better
her guilt says that you must get better
she prays and hopes and orders you to get better.

but you are smarter than her.

you question
where were those prayers when I was left alone with him?
where was that hope as my brain rattled inside my head
and slowly, slowly, splintered?

and you decide that if she won't allow you to die,
you must somehow do it on your own.

because even at only five months old,
whatever fragments of your brain that remain
have a more realistic idea about being "alive"
than this woman who gave life.

--Vasudha Bhavaraju
Hershey, PA

# చింతా నాస్తి ఖిలా

– గురజాడ సత్యకుమారి, SanFrancisco,CA

"చింతా నాస్తి ఖిలా" అన్నారు సదాశివ బ్రహ్మేంద్ర యోగి చింతలు లేవని. ఆయన యోగి కనుక ఆమాట అనగలిగారు. చింతలులేని వారు పసి పాపలు లేక పైన చెప్పిన మహాయోగులు లేదా పిచ్చివాళ్ళు అయిఉండాలి. యోగులకు చింత లేదంటూనే పరమాత్మ చింతన చేస్తూవుంటారు. సంసారులకు అన్నీ చింతలే. చింతలేక పోవడమనేది ఎలా సాధ్యం? "చితి" కి "చింత" కు మధ్యతేడా ఒక 'సున్నా' మాత్రమే. చితి నిర్జీవాన్ని దహించివేస్తే చింత జీవించిఉన్న వ్యక్తినే దహించి వేస్తుంది అంటారు పెద్దలు. అంతటి బలవత్తరమైన శక్తి వుంది ఆ సున్నాలో లేదా శూన్యంలో. నిజంగా ఆలోచిస్తే అంతా శూన్యమే, అంతా మిథ్య అనుకోవడమే కదా వేదాంతసారం. ఆ శూన్యమే మానవుణ్ణి ఆలోచనలో పడేసి తలమునకలుగా చేసివేస్తుంది. కొందఱు ఆ శూన్యంలో పరమాత్ముణ్ణి వెదికే చింతలో పడిపోతారు. మరికొందఱు నాకు అదిలేదు ఇదిలేదు అనే ప్రాపంచిక శూన్య చింతలో పడిపోతారు.

ఈ ఐహిక జీవనమార్గంలో అన్నీ చింతలే. విద్యార్థిగా ఉన్నపుడు పరీక్షల చింత. ఇంజనీరింగు, మెడిసనులాటి వాటికి ఎంట్రన్సుల చింత. సీటు దొరుకుతుందో లేదో చింత. డొనేషన్సు చింత. చదువు తరువాత ఉద్యోగం చింత. కోటా పద్ధతిలో ఎక్కడ తేల్తామో అని ఒక చింత. ఉద్యోగం దొరికిన తరువాత ట్రాన్స్ఫర్, ప్రమోషన్ల చింత. లేదా పరదేశం వెళ్ళాలనే చింత. ఆ దేశాలకు వెళ్తే అక్కడి చింతలే వేరుగా ఉంటాయి. పెండ్లిచింత. మంచి భార్య లేక భర్త రావాలి. తమ జీవిత భాగస్వామితో ఎట్లా గడుస్తుందో అదొక గమ్మత్తయిన చింత. పిల్లల చింత, డబ్బుచాలక చింత. ఈ చింతలతోరణం దీపావళి బాంబుల తోరణంలా చాలా పెద్దది. మాటిమాటికి గుండెదడ పుట్టేటట్లుగా పేలుతూ ఉంటుంది.

అసలు ఈ చింతలకు కారణం భగవత్‌చింతన లేకపోవడం, ఆత్మచింతన లేకపోవడం అంటాడొక వేదాంతి. భగవంతుడు లేడు అన్నవానికి నిశ్చింత. ఉన్నాడేమో! ఉన్నాడు అన్నవానికి ఎవరు, ఎలావుంటాడు, ఆడా, మొగా, శివుడా, కేశవుడా? "మనసివి చింతయ వారం వారం" అంటారు జగద్గురువులు. అందుకే పరమాత్మ ఈ చింతలను తీర్చే చింతామణిని దేవతలపరం చేశాడు "నన్నుకోరండి, మీ చింతలను తీరుస్తా" నంటాడు. "చింత" చింతామణిగా ఒక్క దీర్ఘాక్షరంతో దేవతల కోరికలు తీర్చేదిగా మారింది.

ఆ కోరికలు దుశ్చింతలవుతే ఎవరిని మోసం చేద్దామా ఎక్కడ దోచుకుందామా, దుర్మార్గంగా ఎలా సంపాదిద్దామా–ఇంకా దుశ్చింత విశాలమైతే ఏ దేశాన్ని ఆక్రమిద్దామా అనే దిక్కుగా ప్రయాణం చేస్తుంది. పరమాత్మ అప్పటికి వారి కోరికలు తీర్చినా హిరణ్యాక్షవరాలలాగా తరువాత భస్మాసురుడిలాగా వారే నశించేటట్లు చేస్తాడు. చింతామణిలో చింతలను వదిలి మణిలాటి కాంతిగల్గిన మనీషులకు శాశ్వతకీర్తిని ప్రసాదిస్తాడు.

చింతామణులు వైద్యులు కూడ ఉంటారు. వారు వైద్యంలో ఎంత గొప్పవారంటే చింతామణిలాగా అన్ని రోగాలను నయంచేస్తారు. చింతామణి ఆయుర్వేద ఔషధం కూడాను. చింతలూరు ఆయుర్వేదం మందులకు, వైద్యులకు కూడ ప్రసిద్ధిచెందింది.

ఉత్తరదేశీయులు చింతపండు ఎక్కువగా తినరు. చింతపండువల్లనే తెలుగువాళ్ళకు కీళ్ళజబ్బులెక్కువని మా గుజరాత్ డాక్టరు అంటూండేవాడు. చింతపండుతో వంటకం చేయని, తినని ఆంధ్రులు ఉండరు. చింతపండు పులుసుతో చేసిన పులిహోర ఆంధ్రుల ప్రత్యేకత. పండుగకు, పెండ్లికి, సంతర్పణలకు, పూజలకు, అన్నింటికీ పులిహోర నిండుదనాన్ని ఇస్తుంది అనుకుంటారు ఆంధ్రులు.

అదొక పెద్ద పిండివంట. పిండితో చెయ్యని పులిహోర పిండివంట ఎలా అయ్యిందని సందేహం వచ్చింది మా మరిదిగారి అమ్మాయికి. కాని పిండితో చేసిన వంటలన్ని పులిహోరముందు దిగదుడుపే. "నతత్ భోజనం తింత్రిణీ రసేన వినా" అన్నాట్ట ఒక మహాకవి. తింత్రిణీ రసం అంటే చింతపండు రసం. చారుకాని పులుసు కాని అయ్యుండాలి. పులుసు అదే ధప్పళం ఆంధ్రుల పెండ్లి భోజనానికి తప్పనిసరి. ఈ పులుపులన్నిటికీ మూలపదార్థం చింతపండు. దానికి మూలం చింతచెట్టు. ఈ చెట్టు ఇచ్చే చింత చిగురు, చింతపండు, చింతకాయ అన్ని చింతలు మనకిచ్చి ఆ చెట్టుమాత్రం నిశ్చింతగా నీడనిస్తూ ఎండి కాల్చినపుడు చిటపటలాడుతూ అథార్టీ చేస్తూవుంటుంది. ఏమాటకామటే చెప్పుకోవాలి చింతకాయ పచ్చడి అన్నంతింటూ మన చింతలన్నీ ఆక్షణంలో మఱచిపోతాము సుమండి! ఆనందం ఎప్పుడూ ఉండిపోతే ఎలాగా? అందుకని పచ్చి చింతకాయనే ఉప్పులో ఊరవేసి ఉంచుతాం. మన చింతలను కూడా అప్పుడప్పుడూ గుర్తుకు తెచ్చుకొని చింతిస్తూ ఉంటాము. ఈ చింతల గొడవలు పడలేక ఎక్కడికో వెళ్ళిపోయి నిశ్చింతగా కాలం గడుపుదామని అనుకుండొక విరక్తిజీవి.

సంసారచింతలు వదుల్చుకుందామని ఆశ్రమానికి వెళ్తే అక్కడ ఆత్మచింతన వదలదు కదా! ఆత్మ ఏమిటి? పరమాత్మకు ఆత్మకు గల సంబంధం ఏమిటి? ప్రాణయామం చేయాలా, ధ్యానమా? ఏ విధంగా అర్థం అవుతుంది అనే రక రకాల చింతలలో పడిపోతాడు. అన్నిటికీ మూలం చిత్తం అంటాడు గురువుగారు. "చిత్తం", "చింత" ఈ రెంటికీ పెద్ద తేడా లేదుకూడా. ఈ రెంటికీ సంబంధించిన '0' శూన్యం ఉందే, మనస్సును ఆవిధంగా చేసుకోవడం ఎలాగా అన్నది చింతనీయము. అనేక గ్రంథాలు తిరగవేస్తాడు. ఎంతతో గురువులను సేవిస్తాడు. అసలు భగవత్ చింత తగ్గి గురువుల చింతలో పడిపోతాడు. తన బాధ్యత, తన చింతలను గురువుకు ఒప్పగిస్తే, ఆయన తన చిత్తాన్ని కంట్రోలు చేసి పరమాత్మను తనకప్పగిస్తాడని, అప్పుడు నిశ్చింతగా దైవచింతనలో కాలం గడపవచ్చని అనుకుంటూ ఉంటాడు.

నిశ్చింత అసలు ఆడ పిల్లల తండ్రి నిఘంటువులోని ఆఖరి పేజీలోనైనా ఉంటుందా అనేది చింతనీయాంశము. ఆడపిల్ల పుట్టింది మొదలు అన్నీ చింతలే.

"చింతామణి" అనే పేరు పెట్టుకొని వేరేరకమైన కోర్కెలు తీరుస్తూ తనను నమ్మిన సుబ్బిశెట్టిని సర్వనాశనం చేసిన నాటకంలో నాయికను గురించి తెలియని ఆంధ్రులు అరుదే. చరిత్రకెక్కిన యువతి చింతామణి.

ఆవిధంగానే "ఒ పరమాత్మా! ఒ రామా! నిన్ను ఇన్ని విధాలుగా తలుస్తున్నానే! నాకీ బాధలేమిటి? ఈ దెబ్బలు, కారాగారవాసమేమిటి? నేనేమి అపరాధం చేసాను–ప్రభుత్వం సొమ్ము పైసాకూడా నా స్వంతానికి ఖర్చుపెట్టుకోలేదే? భార్యాబిడ్డలను పోషించడానికి ఉపయోగించలేదే–అంతా నీ గుడికట్టడానికి, నీకు, నీ తమ్ముడికి, భార్యకు నగలు చేయించడానికే ఉపయోగించానే" అంటూ, "సీతమ్మకు చేయిస్తి చింతాకు పతకము రామచంద్రా!" అంటూ ఆ చింతాకు పతకము తననెంత చింతలపాలు చేసిందో చెప్పుకొని ఏడ్చాడు మహాభక్తుడు భద్రాచల రామదాసు. ఆయనకు భక్తులలో మహోన్నత స్థానాన్ని కల్పించిందా చింతాకు పతకం.

ఆంధ్రుల ఉగాది పచ్చడి కొత్త చింతపండు రసంతోనే చేస్తారు. జీవితంలోని సుఖదు:ఖాలకు ప్రతీక ఈ పచ్చడి. చింతలు ఉంటేనే సుఖాల ఆనందం బాగా తెలుస్తుంది. చీకటి ఉంటేనే వెలుతురు యొక్క గొప్పదనం తెలుస్తుంది. చింతలు ఎలాగు తొలగిపోవు, కనుక చింతకాయకు ఉప్పువేసి ఊరవేసి రుచిపుట్టేట్లు

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

**Mon. – Fri.** : 10 am - 6 pm
**Saturday** : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency**
**Representative**

Member
ASTA
American Society of Travel Agents



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*

**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**

AMERICAN EXPRESS®

FINANCIAL ADVISORS